ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వార్తలు
శుక్రవారం 16 ఆగస్టు 2024


మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న విద్యాధరి (కందుకూరు సబ్ కలెక్టర్), లవన్న (డీఆర్వో)


మలోల (నెల్లూరు ఆర్డీవో), శీనానాయక్ (కావలి ఆర్డీవో), మధులత (ఆత్మకూరు ఆర్డీవో), బాపిరెడ్డి (నుడా వీసీ)


చిన్న ఓబులేశ్ (స్పెషల్ కలెక్టర్), పద్మావతి (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), కన్నమ నాయుడు (జడ్పీ సీఈవో), సాంబశివారెడ్డి (డీడీ డీఆర్‌డీఏ),


తిరుపతయ్య ఆడిట్ అధికారి , చందర్ (డీటీసీ), సురేష్ , నాగలక్ష్మి


శ్రీరాములు, విజయ నిర్మల, రామ్మోహన్‌రావు, పద్మజకుమారి


హజరత్‌బాబు, విజయభాస్కర్, అశోక్ వర్ధన్, సతీష్‌కుమార్


వేణుగోపాల్, సుప్రియ, లక్ష్మీప్రసన్న, విజయకుమార్


కోటేశ్వరరావు , అరుణ్‌కుమార్, సాయి ప్రియంకా, ప్రవీణ్‌కుమార్,


సలాఉద్దీన్, సాయిశరణ్య, విష్ణుకుమార్, మస్తాన్‌బాబు


సందీప్, నవీన్‌కుమార్, శైలజా, సునీల్‌కుమార్


అరుణ్‌తేజ్, రాహుల్, నాగేంద్ర, మహేంద్ర


సాయి, ప్రదీప్, గోవర్ధన్, శ్రీకాంత్


పద్మావతి, వెంకటేశ్వర్లు, ఖాదర్‌హుసేన్, సుమంత్


రామారావు, భాన్‌కుమార్ (గిరిజన సంక్షేమం), చాణక్య, శ్రీహరి (ఏఎస్ఐ)


అచ్యుతమణి, సౌజన్య, చంద్రశేఖర్ (డీఎఫ్‌వో), శ్రీనివాసరావు


శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, సుబ్బారావు, నాగేశ్వరమ్మ


శాంతి కపోతాలను ఎగరవేస్తూ..


డ్రోన్ ద్వారా జెండాను ఎగరవేస్తూ..


దుత్తలూరు సెంటర్‌లో భారీ జెండాతో విద్యార్థుల మానవహారం


కావలిలో వందడుగుల ఎత్తులో జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న టీడీపీ నేత బీద, ఎమ్మెల్యే కావ్య తదితరులు

అవినీతి రహిత సమాజం కోసం

అకుంఠిత దీక్షతో..

- పట్టణాలు, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి
- 38,330 మందికి కౌలురైతు కార్డులు
- రామాయపట్నం పోర్టు, ఫిషింగ్‌హార్బర్‌ల నిర్మాణంతో ఉపాధి
- ప్రజలనుద్దేశించి మంత్రి నారాయణ ప్రసంగం
- ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం

నెల్లూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : 'ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ కోసం అనే పోర్టల్‌ను ప్రారంభించారు. గ్రామాలు, పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి, అవినీతి రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు అకుంఠిత దీక్షతో పని చేస్తోంది.' అంటూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఉద్ఘాటించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం నెల్లూరులోని పోలీసు పరేడు మైదానంలో జరిగాయి. మంత్రి నారాయణ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. కలె క్టర్ ఓ ఆనంద్, ఎస్పీ జీ కృష్ణకాం త్‌లతో కలిసి పోలీసు గౌరవవంద నాన్ని స్వీకరించారు. స్వేచ్ఛకు గుర్తుగా శాంతికపోతాలను గాలిలోకి ఎగురవేశారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షే మ కార్యక్రమాలను వివరించ డంతోపాటు భవిష్యత్ ప్రణాళికను కూడా ప్రజల ముందుంచారు.

● ఖరీఫ్ సీజన్లో 16,540 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేశారు. 38,330 మందికి కౌలు రైతు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 23,200 మందికి అందజేశాం. 25,935 ఎకరాల్లో బిందు, తుంపర్ల సేద్య పరికరాలు అమర్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం. 'సోమశిల'లో దెబ్బతిన్న ఆప్రాన్ పనులు 25 శాతం పూర్తయ్యాయి. ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్ ఫేజ్-2 కింద జిల్లాలో దుత్తలూరు, వింజమూరు, ఉదయగిరి, మర్రిపాడు మండలాల్లో 46,453 ఎకరాలకు నీరు అందించేందుకు రూ.649 కోట్లతో మొదలైన పనులు 35 శాతం పూర్తయ్యాయి. సోమశిల - కండలేరు వరద కాలువ వెడల్పు, లైనింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.

● గుడ్లూరు మండలంలో 850 ఎకరాల్లో రూ.3700 కోట్లతో రామాయపట్నం పోర్టు నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఈ పోర్టు ద్వారా సుమారు 5 వేల మందికి ప్రత్యక్షంగా, మరో 15 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. పోర్టు ఆధారిత ఇతర పరిశ్రమల కూడలి స్థాపనకు 4150 ఎకరాల విస్తీర్ణంలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు స్థాపించి 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేం దుకు ఏర్పాట్లు జరుగు తున్నా యి.

● బోగోలు మండలం జువ్వలదిన్నెలో రూ.288.86 కోట్లతో చేపట్టిన ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తయితే 250 పడవలకు బెర్తింగ్ సదుపాయం ఉంటుంది. పరోక్షంగా 10 వేల మందికి లబ్ధి చేకూరుతుంది. జాతీయ కామధేను పశుక్షేత్రంలో 19 రకాల స్వదేశీ పశువుల అభివృద్ధి జరిగింది.

● ఏపీ టిడ్కో పథకం కింద జిల్లాలో 5712 మందికి ఇళ్లు కేటాయించే క్రమంలో ఇప్పటివరకూ 3345 మంది లబ్ధిదారులకు రూ.101.14 కోట్ల గృహరు ణాలు మంజూరు అయ్యాయి.

● నెల్లూరు, కావలి, ఆత్మకూరు, కందుకూరు, బుచ్చిలలో ఐదు హ్యాండ్ వాష్ స్టేషన్లను ప్రజల కోసం ఏర్పాటు చేశాం.




నెల్లూరు : పోలీస్ కవాతు మైదానంలో త్రివర్ణపతాకాన్ని ఎగరవేసి వందనం చేస్తున్న మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు

● నెల్లూరులో ఏడు అన్న క్యాంటీన్లను పునఃనిర్మిస్తున్నాం. డా.ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా 51,607 మందికి వివిధ ఆసుపత్రులలో వైద్యం అందించి రూ.114.85 కోట్లు ఖర్చు చేశాం.

● ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. భూరికార్డుల భద్రత విషయంపై ప్రభుత్వం త్వరలో పటిష్ఠ నిర్ణయం తీసుకోబోతున్నది. పేదలకు న్యాయం చేకూరేలా త్వరలో ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టానికి సవరణలు చేయబోతున్నాం. జిల్లాలోని రీసర్వే జరిగిన 328 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రీసర్వేలో వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ ఫేజ్-4 కింద రూ.4.5 కోట్లతో 9 పనులు మంజూరయ్యాయి. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయి.

● నెల్లూరులో విలీనమైన గ్రామాలకు తాగునీటి సరఫరాకు పైపులైన్లు ఏర్పాటుకు, కావలి, కందుకూరు, బుచ్చి, అల్లూరు మున్సిపాలిటీలలో తాగునీటి కోసం రూ.676 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులు జరుగుతున్నాయి. జిల్లాలో 4202 ఎకరాలు సేకరించి 29 పారిశ్రామిక వాడలుగా అభివృద్ధి చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం అందుబాటులో ఉంచాం.

● డయల్ 112 ద్వారా 25,572 కాల్స్‌ను స్వీకరించి నిమిషాల వ్యవధిలోనే సమస్యలను పరిష్కరించాం. సైబర్ నేరాల ద్వారా బాధితులు పోగొట్టుకున్న నగదును రికవరీ చేసి సుమారు రూ.25 లక్షలను వారి ఖాతాలో జమ చేయించాం. 297 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని 14 కేసులు నమోదు చేశాం. జిల్లా వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో 12,184 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాం" అంటూ మంత్రి నారాయణ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ వేడుకల్లో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జేసీ కే కార్తీక్, నెల్లూరు కమిషనర్ సూర్యతేజ, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, టీడీపీ నేతలు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరం



నెల్లూరు (సాంస్కృతికం) : 78వ భారత స్వాతంత్ర్యం వేడుకలు జిల్లావ్యాప్తంగా అంబరాన్ని తాకాయి. ఉదయం 7 గంటల నుంచి త్రివర్ణ పతాకాల ఆవిష్కరణ, దేశభక్తి గీతాలతో జెండా వందనం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వానికి తొలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుక కావడంతో పతాకావిష్కరణ ఉత్సవాలు ఏడాదిపాటు మదిలో నిలిచిపోయేలా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేటు కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు తమ తమ ప్రాంతాలలో త్రివర్ణ పతాకాలను ఎగరవేసి వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. నెల్లూరులోని పోలీస్ కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని చాటుతూ శకటాలు ప్రదర్శన జరిగింది. డీఆర్డీఏ వెలుగు రథం ప్రథమం, అటవీ శాఖ ద్వితీయం, మహిళా శిశు సంక్షేమ రథం తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఇక దేశభక్తిని చాటుతూ వివిధ విద్యాసంస్థలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


వేడుకలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నేతలు


ఆకట్టుకున్న అటవీ శాఖ శకటం


విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం

వరములీయవే వరలక్ష్మీ!

నేడు వరలక్ష్మీ వ్రతం ● ఆలయాల్లో ఏర్పాట్లు



నెల్లూరు (సాంస్కృతికం) : భక్తితో వేడుకుం టే వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మి. వరలక్ష్మీ వ్రతం చేసుకునేందుకు ఏ నిష్ఠలు నియమాలు మడులు అవసరం లేదు. మంచి మనసు, భక్తి ఉంటే చాలు. శ్రావణ మాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జిల్లావాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ మేరకు శుక్రవారం ఈ వ్రతాన్ని భక్తితో జరుపుకునేందుకు అవసరమైన పూజాసామగ్రిని ముందురోజే కొనుగోలు చేసుకున్నారు. దీంతో నెల్లూరులోని ప్రధాన కూడళ్లు, కావలి, కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి, బుచ్చిరెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో వాణిజ్య సముదాయాలు కిటకిటలాడాయి. మంగళకరమైన వరలక్ష్మీవ్రతాన్ని చేయడం వల్ల ఆమె కృపాకటాక్షం కలిగి ఐశ్వ ర్యం సిద్ధిస్తుంది. సత్‌సంతానం తోపాటు ధాన్యం, పశు, గుణం, జ్ఞానం తదితర సంపదలు చేకూరుతాయి. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా జిల్లాలోని దేవాలయాలు, మహాలక్ష్మీ ఆలయాల్లో సామూహిక లక్షకుంకుమార్చనకు భారీ ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయ 5.57 నుంచి 8.14 గంటల వరకు, మధ్యాహ్నం 12.50 గంటలు వరలక్ష్మీ వ్రతానికి శుభ ముహూర్తాలుగా వేద పండితులు తెలిపారు.

ప్రజలు బాధ్యతతో మెలగాలి

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న టీడీపీ నేతలు

నెల్లూరు (వైద్యం), ఆగస్టు 15 : ప్రభుత్వాలే కాకుండా ప్రజలు కూడా దేశం విషయంలో బాధ్యతతో మెలగాలని టీడీపీ జిల్లా అధ్య క్షుడు అబ్దుల్ అజీజ్ పిలుపు నిచ్చారు. గురువారం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ మహానుభావుల త్యాగానికి ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు తాళ్లపాక అనూరాధ, చెంచలబాబు యాదవ్, జెన్ని రమణయ్య, రాజానాయుడు, నన్నే సాహెబ్, మామిడాల మధు, సాబీర్‌ఖాన్, పెంచల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశ్రమంలో మువ్వన్నెల రెపరెపలు



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు

ఇందుకూరుపేట, ఆగస్టు 15 : మండలంలోని పల్లెపాడు పినాకి నీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయ ణరెడ్డిపేట శ్రీసాయిరాం ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థులు 100 అడుగుల భారీ జాతీయ పతాకంతో స్కూల్ దగ్గర నుంచి ర్యాలీగా పినాకినీ సత్యాగ్రహం గాంధీ ఆశ్రమానికి చేరుకున్నారు. అనంతరం కరస్పాండెంట్ జీపీ జగదీశ్వర్‌బాబు జాతీయ జెండాను ఎగర వేశారు. మహాత్మాగాంధీ, స్థలదాత పొణక కనకమ్మ విగ్రహాలకు కోకన్వీనర్ నెల్లూరు రవీం ద్రరెడ్డి, శ్రీసాయిరాం స్కూల్ డైరెక్టర్ రాధారాణి ఖాదీ వస్త్రాలు, పూలమాలలు సమర్పించారు. అనంతరం కమిటీ సభ్యులు గంపల మంజుల, కందికట్టు రాజేశ్వరి, కరణం సుభా షిణి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయిని జ్యోతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రవిప్రకాష్, సుకుమార్‌రెడ్డి, సాయిరాం స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చైనా సరిహద్దులో జెండా ఎగురవేసిన ఉదయగిరి వాసి



సహచరులతో చైనా సరిహద్దులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న దినేష్

ఉదయగిరి రూరల్, ఆగస్టు 15: మండలంలోని సర్వరాబాదు గ్రామానికి చెందిన దారపనేని దినేష్ ఆర్మీలో కెప్టెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం చైనా బార్డర్‌లో తోటి జవాన్లతో కలిసి జాతీయ జెండాను ఎగుర వేశారు. దేశ రక్షణ కోసం అన్నివేళలా పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు.

మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం

● వీఎస్‌యూ వీసీ విజయభాస్కర్‌రావు

వెంకటాచలం, ఆగస్టు 15 : ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చి మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నామని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ సారంగం విజయభాస్కర్‌రావు అన్నారు. మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న వీఎస్‌యూలో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశం సాధించిన ప్రగతిని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ కే సునీత, వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ విజయ పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న వీసీ

జిల్లా కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం



జిల్లా కోర్టులో జరిగిన జెండా పండుగలో జిల్లా ప్రధాన న్యాయాధికారి యామిని, తదితరులు

నెల్లూరు (లీగల్), అక్టోబర్ 15 : జిల్లా కోర్టు భవనంపై జాతీయ జెండాను జిల్లా ప్రధాన న్యాయాధి కారి సీ యామిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 3వ. 4వ, 5వ, 8వ జిల్లా జడ్జీలు ఎల్ తేజోవతి, కే శ్రీనివాసరావు, ఎన్ సరస్వతి, జీ గీత తదితరులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పీ ఉమామహేశ్వర్ రెడ్డి, పీ సుందరయ్య యాదవ్ సంయుక్తంగా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు న్యాయాధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయవాది గుమాస్తాలు పాల్గొన్నారు.

మురికి శుద్ధి ప్లాంట్‌కు పునరుజ్జీవం

● వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం
● పునఃప్రారంభానికి పరిశీలిస్తున్న అధికారులు
● అందుబాటులోకి వస్తే రోజుకు 62 వేల లీటర్ల శుద్ధి



జీజీహెచ్‌లో మురికి శుద్ధి ప్లాంట్ వద్ద శుభ్రం చేస్తున్న కార్మికులు

నెల్లూరు(వైద్యం), ఆగస్టు 14 : నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో ఉన్న మురికి నీటి శుద్ధి ప్లాంట్ పునరుజ్జీ వానికి అడుగులు పడుతున్నా యి. 2017లో అప్పటి టీడీపీ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుంచి వచ్చే మురుకు నీటిని, ఇతర నీటిని శుద్ధి చేసేం దుకు రూ. 1.80 కోట్లు ఖర్చు చేసి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. సాంకేతిక నైపుణ్యాన్ని ఉప యోగించి ఇక్కడ ప్రతి రోజు 62 వేల లీటర్ల నీటిని శుద్ధి చేసేందుకు అవకాశం ఉంది. దీని నిర్వ హణ బాధ్యతను ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించి ఏడాదికి రూ.10 లక్షల చొప్పున చెల్లించే వారు. 2020 వరకు ఈ ప్లాంట్‌లో మురికి నీరు శుభ్రం చేసేవారు. రాష్ట్రంలో ఇటువంటి మురికి శుద్ధి ప్లాంట్లు రెండే ఉన్నాయి. అందులో ఒకటి గుంటూరు జీజీహెచ్‌లో ఉండగా రెండోది నెల్లూరులో ఏర్పాటు చేశారు.

వైసీపీ పాలనలో నిర్లక్ష్యం

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మురికి నీటి శుద్ధి ప్లాంట్ నిర్వహణను నిర్లక్ష్యం చేసింది. దీంతో ఆదరణకు నోచుకోక ప్లాంట్ మూత పడింది. ఇందులో ఉన్న ఆధునిక పరికరాలు కూడా మరమ్మతుకు గురయ్యాయి. లక్షల రూపాయల విలువ చేసే ఎలక్ట్రోడ్స్ నిరుపయోగంగా మారాయి. ప్లాంట్ ప్రాంతంలో పిచ్చి చెట్లు మొలిచాయి. ప్లాంట్ వద్ద ప్రస్తుతం దాదాపు 14 అడుగుల మేర మురికి నీరు నిలిచి ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తోంది.

అధికారుల పరిశీలన

ఇటీవల రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో మురికి శుద్ధి ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. టీడీపీ కూటమి ప్రభుత్వ ఆదేశాలతో ప్లాంట్‌ను పునరుద్ధరించేందుకు అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ ప్లాంట్‌కు వెళ్లే రహదారిని ఏపీఎం ఎస్ఐడీసీ అధికారులు శుభ్రం చేశారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఇంజనీరింగ్ అధికారులు ప్లాంట్‌ను పరిశీలించారు. ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకు రావడానికి తీసుకోవాల్సిన చర్యలపై కసరత్తు చేస్తున్నారు. మురికి నీటిని శుద్ధి చేసే ప్రక్రియలో ఎంతో అనుభవం ఉన్న గ్రీన్ ఎకో సంస్థను అధికారులు సంప్రదించారు. ఆ సంస్థ ప్రతినిధులు త్వరలో ఇక్కడి ప్లాంట్‌ను సందర్శించనున్నారు. ఆ తర్వాత ప్లాంట్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.



ప్లాంట్ వినియోగంలో లేకపోవడంతో నిలిచి ఉన్న మురికినీరు

ఒకవర్గం వారిని అడ్డుకుంటున్న పోలీసులు



ధర్మవరంలో ఇరువర్గాల ఘర్షణ

● 13మందికి గాయాలు.. 20మందిపై కేసు

వరికుంటపాడు, ఆగస్టు 15: ధర్మవరం గ్రామ శివారు ప్రాంతంలోని చెరువుకు ఆనుకొని ఉన్న ప్రభుత్వ అనాధీన భూమి విషయమై ఇరువర్గాల మధ్య నెలకొన్న వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ ఘటనలో 13 మంది గాయపడ్డారు. వివరాల మేరకు.. సర్వే నంబరు 148-1లోని 3.30 ఎకరాల ప్రభుత్వ అనాధీనం భూమిని సాగు చేసుకునేందుకు ఇటీవల ఇరువరీయుల నడుమ పోటీతత్వం నెలకొనడంతో పలుమార్లు వివాదాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఓ వర్గంవారు ట్రాక్టర్‌తో భూమిని సాగు చేసుకునేందుకు పూనుకోవడంతో విషయం తెలుసుకున్న మరో వర్గీయులు అక్కడికి చేరుకొని పనులను అడ్డుకున్నారు. వాగ్వివాదం చిలికి చిలికి గాలి వానగా మారి ఘర్షణకు దారి తీసింది. ఒకరిపై మరొకరు రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్నారు. గ్రామంలోనూ ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఏ క్షణంలో ఎలాంటి సంఘ టనలు చోటు చేసుకుంటాయోననే భయాందోళనలతో ప్రజలు హడలిపోతున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ తిరుపతయ్య సిబ్బందితో గ్రామానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చి పికెటింగ్ ఏర్పాటు చేశారు. క్షతగాత్రులను ఉదయగిరి, ప్రకాశం జిల్లా పామూరు ప్రభుత్వ వైద్యశాలలకు తరలించారు. వారిలో కొంత మందికి మెరుగైన వైద్యం ఆత్మకూరుకు తరలించారు. ఆపై భూమిని పరిశీలించడంతో పాటు వివాదాలకు దారితీసిన కారణాలపై ఆరా తీసి ముగ్గురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సీతారామపురం ఎస్ఐ అనూష అక్కడికి చేరుకొని మహిళలను అదుపు చేశారు. ఇరు వర్గాలకు చెందిన 20 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనంత రం తహసీల్దారు ఎస్ఎండీ హుస్సేన్ ఆదేశాల మేరకు వీఆర్వో ఆదినారాయణ, వీఆర్ఏ చంద్రమౌళి వివాదాస్పద భూమిలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

రేపు ఉపరాష్ట్రపతి రాక

స్వర్ణభారత్ ట్రస్టు వార్షికోత్సవానికి హాజరు

నేటి రాత్రి నగరానికి చేరుకోనున్న గవర్నర్

నెల్లూరు (హరనాథపురం), ఆగస్టు 15 : భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ శనివారం జిల్లాకు రానున్నారు. ఈయన పర్యటనకు రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తరపున ఉపరాష్ట్రపతికి స్వాగతం, వీడ్కోలు పలకనున్నారు. కాగా, శనివారం ఉదయం 10.30 గంటలకు తిరుపతి విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నెల్లూరు లోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 2.55 గంటల వరకు జరిగే స్వర్ణభారత్ ట్రస్టు 23వ వార్షికోత్సవ వేడుకల్లో ఉపారాష్ట్రపతి పాల్గొంటారు. అనంతరం ఆయన తిరుగు ప్రయాణమవుతారు.

● నేడు, రేపు గవర్నర్ పర్యటన

రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్ర, శనివారాల్లో జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం సాయంత్రం విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి రైలులో బయలుదేరి రాత్రి 7.18 గంటలకు నెల్లూరుకు చేరుకుని, ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బస చేస్తారు. 17న ఉదయం 10.30 గంటలకు పోలీసు పరేడ్ మైదానంలో ఉపరాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. అక్కడ నుంచి వెంకటాచలంలోని అక్షర విద్యాలయానికి, ఆ తర్వాత స్వర్ణభారత్ ట్రస్టుకు చేరుకుంటారు. 10.50 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు స్వర్ణభారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు నెల్లూరు నుంచి విజయవాడకు రైలులో వెళతారు.



వెంకయ్యనాయుడుతో మాట్లాడుతున్న జిల్లా ఉన్నతాధికారులు

● ఏర్పాట్ల పరిశీలన

వెంకటాచలం: ఉప రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో గురువారం జిల్లా ఉన్నతాధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. అక్షర విద్యాలయం, స్వర్ణభారత్ ట్రస్ట్‌లలో ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుతోనూ చర్చించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జేసీ కార్తీక్, మునిసిపల్ కమిషనర్ సూర్యతేజ, సబ్‌కలెక్టర్ విద్యాధరి, పలువురు జిల్లా అధికారులు ఉన్నారు.

వెంగమాంబకు పల్లకీసేవ

దుత్తలూరు (ఉద యగిరి రూరల్), ఆగస్టు 15: నర్రవాడ వెంగమాంబ పేరంటాలమ్మ పల్లకీసేవను గురువారం పూర్వ విద్యార్థులు వైభవంగా నిర్వహించారు. నర్ర వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రతి ఏడాది అమ్మవారికి ప్రత్యేక పూజలు, విశేష అలంకర ణలతోపాటు పల్లకిసేవ నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈ ఏడాది కూడా ఈ పూజలు చేపట్టారు. అనంతరం భక్తులు, పాఠశాల విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పచ్చవ మల్లికార్జున, వెంకటే శ్వర్లు, పచ్చవ వెంగయ్య, ఏలూరు వెంకటరత్నం, నారపరెడ్డి, అశోక్ పాల్గొన్నారు.



పల్లకీ సేవ నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులు

వెల్లంటి అడవుల్లో ఇసుక డంప్

● రాత్రిళ్లు రహస్యంగా రవాణా

నెల్లూరు రూరల్, ఆగస్టు 15 : పెన్నా నది పరీవాహకం వెంబడి ఇసుక అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినా కొందరు వ్యక్తులు ఏదో ఒక మార్గాన రహస్యంగా తరలిస్తూనే ఉన్నారు. ఇందులో భాగంగా నెల్లూరు - తాటిపర్తి రహదారి వెంబడి వెల్లంటి సమీపాన అటవీ ప్రాంతం లో ఇసుకను డంప్‌చేసి రాత్రుళ్లు బయటకు తరలిస్తున్నట్లు సమాచారం. వెల్లంటికి చెందిన కొందరు గ్రామస్తులు గురువారం ఈ డంప్‌ను గుర్తించారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఇక్కడకు తీసుకువచ్చి ఆపై రాత్రి సమయంలో టిప్పర్లకు లోడ్ చేసి హద్దులు దాటిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు.



వెల్లంటి వద్ద అటవీ ప్రాంతంలో ఇసుక డంప్

సోమశిలలో నీటి నిల్వ

అనంతసాగరం, ఆగస్టు 15: సోమశిల జలాశయానికి ఎగువ నుంచి గురువారం 10133 క్యూసెక్కుల ప్రవాహం వస్తున్నట్లు అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా ప్రస్తుతం 20.837 టీఎంసీల నిల్వ ఉంది. దిగువ డెల్టా, ఉత్తర, దక్షిణ కాలువలకు 210 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

పంచాయతీలపై ఫిర్యాదుల వెల్లువ

● విచారిస్తున్న అధికారులు... కార్యదర్శులపై వేటు

నెల్లూరు (జడ్పీ), ఆగస్టు 15 : గత ప్రభుత్వంలో నిబంధనలు తుంగలో తొక్కి అధికార పార్టీకి కొమ్ముకాసి, పంచాయతీల్లో నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డ అధికారులపై వేటు పడుతోంది. అధికారపార్టీ నేతలు చెప్పిందే చట్టమన్నట్టుగా వ్యవహరించిన కొంతమంది పంచాయతీ కార్యదర్శులు ఇప్పుడు శిక్షలను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పంచాయతీల్లో జరిగిన అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో విచారణ చేపడుతున్న అధికారులు ఒక్కొక్కరిపై వేటు వేస్తున్నారు. ముత్తుకూరు సర్పంచు ఏకంగా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ను కలిసి తనకు సంబంధం లేకుండానే నిధులు దుర్వినియోగం చేశారంటూ ఫిర్యాదు చేశారు. నెల్లూరు రూరల్ మండలం 5 పంచాయతీలు, పొదలకూరు మండలంలో ఒక పంచాయతీ, మనుబోలు మండలంలో ఒక పంచాయతీ, వింజమూరు, వరికుంటపాడు మండలాల్లోని ఒక్కో పంచాయతీలపై కలెక్టర్‌కు ఫిర్యాదులు అందాయి. దీంతో విచారిస్తున్న అధికారులు వాస్తవాలు వెలుగులోకి రావడంతో వేస్తున్నారు. పొదలకూరు మండలం ప్రభగిరిపట్నం, మనుబోలు మండలంలోని జట్లకొండూరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేశారు. ఇంకా పలువురిపై వేటు పడే అవకాశాలు కనబడుతున్నాయి. గత ప్రభుత్వంలో నేతలు చెప్పినట్లు తలూపిన కార్యదర్శులలో ఇప్పుడు వణుకు మొదలైంది.

స్వర్ణభారత్‌లో జైపూర్ కృత్రిమ అవయవాల శిబిరం

● నేడు ప్రారంభించనున్న వెంకయ్యనాయుడు

వెంకటాచలం, ఆగస్టు 15: వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జైపూర్ కృత్రిమ అవయవాల ఉచిత అమరిక శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపావెంకట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుండి మూడురోజులపాటు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో శిబిరాన్ని ఏర్పాటుచేసి కేలిపర్స్, వీల్‌చైర్లు, వాకర్లు, క్రచెస్ ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. భగవాన్ మహవీర్ వికలాంగ్ సహాయ సమితి హైదరాబాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన శిబిరాన్ని పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ప్రారంభించనున్నారన్నారు. శిబిరానికి వచ్చిన వారికి కొలతలు తీసుకొని తయారు చేయించి తర్వాతరోజు కృత్రిమ అవయవాలు అమర్చడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాల నుండి వచ్చే వారికి భోజనం, వసతి ఏర్పాట్లు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. శిబిరానికి వచ్చే వారు తప్పకుండా ఆధార్ కార్డు జెరాక్స్ కాపీ తీసుకొని రావాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 9959883250, 9676192101 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	107
లేయర్ లైవ్	95
స్కిన్ చికెన్	204
స్కిన్‌లెస్	224
లేయర్	161

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.6752
వెండి కిలో ధర	రూ. 84,000
వెండి ఒక గ్రాము	రూ. 87.00

యువతి తల్లిదండ్రులకు అప్పగింత

నెల్లూరు(క్రైం), ఆగస్టు 15: మతిస్థిమితం సరిగా లేని యువతి ఇంటి నుంచి వెళ్లిపోయిందని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసిన వెంటనే గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు యువతిని గంటల వ్యవధిలో తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుల సమాచారం మేరకు... నగరంలోని గుప్తాపార్క్ సమీపంలో సాయిరాం కుటుంబం నివసిస్తోంది. ఆయన కుమార్తె కొంత కాలంగా మతిస్థిమితం సరిగా లేక బాధపడుతోంది. పలుమార్లు ఆమె ఇంటి నుంచి వెళ్లిపోగా కుటుంబసభ్యులు వెతికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో గురువారం యువతి ఇంటి నుంచి వెళ్లిపోయింది. బాధిత కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించినా ప్రయోజనం లేకపోవడంతో సంతపేట పోలీసులను ఆశ్రయించారు. ఇన్‌స్పెక్టర్ మద్ది శ్రీనివాసరావు సిబ్బందిని అప్రమత్తం చేశారు. కోవూరు వద్ద యువతిని గుర్తించి కుటుంబసభ్యులకు అప్పగించారు. వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

ఉదయగిరి రూరల్, ఆగస్టు 15: శకునాలపల్లి క్వారీ సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతిచెంది ఉండడాన్ని గురువారం స్థానికులు గుర్తించారు. మృతిచెందిన వ్యక్తి సీతారామపురం మండలం దేవమ్మచెరువు గ్రామానికి చెందిన మేకల పోలయ్యగా అనుమాని స్తున్నారు. పోలయ్య నాలుగు నెలలుగా శకునాల పల్లి సమీపంలోని చేపల చెరువు వద్ద కుటుంబ సభ్యులతో కలిసి కాపలా ఉంటున్నాడు. ఈ నెల 5న అదే మండలం సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అతని బంధువైన మరో వ్యక్తితో కలిసి కల్లు తాగేందుకు వెళ్లాడు. అయితే తీసుకెళ్లిన వ్యక్తి తిరిగి రాగా పోలయ్య మాత్రం రాలేదు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు అతని కోసం గాలిస్తు న్నారు. ఈ తరుణంలో క్వారీ సమీపంలో పశువు లను వెతికేందుకు అటవీ ప్రాంతానికి వెళ్లిన స్థాని కులు ఓ మృతదేహాన్ని గుర్తించారు. మధ్యాహ్నం వరకు అక్కడ మృత దేహం ఉండగా సాయంత్రానికి కాల్చివేయడాన్ని స్థానికులు గుర్తించారు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందించడంతో వారు విచారణ చేపడుతున్నారు.

తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

● వైసీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు

వెంకటాచలం, ఆగస్టు 15 : మండలంలోని అనికేపల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరులైన వైసీపీ నేతలు కోడూరు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, చెమికల కిరణ్, మేకల నరసయ్య, గడ్డం గోపాల్, గడ్డం సురేంద్ర, మాణికల వేణు, శ్రీనివాసులపై అదే గ్రామానికి చెందిన కాకు కిషోర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం మేరకు.. అనికేపల్లి పంచాయతీ పరిధిలోని కాశీనగరం వద్ద తాము ఎలాంటి గ్రావెల్ తవ్వకాలు చేయకుండానే చేసినట్లుగా సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వాస్తవానికి ఆ తవ్వకాలు గత వైసీపీ ప్రభుత్వంలో చేసినవని, గత రెండేళ్ల కిందట చేసిన తవ్వకాలను తమపై మోపి నిందలు వేయాలని చూస్తున్నారన్నాడు. అంతేకాకుండా తనను కొట్టి దుర్భాషలాడి చంపేస్తామని బెదిరిస్తున్నారని వాపోయాడు. పోలీసులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి విచారణ జరిపించి తవ్వకాలు చేపట్టిన వారిపై, తమపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

జనసేన సభ్యత్వ నమోదు విజయోత్సవం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), ఆగస్టు 15: జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు విజయోత్సవ సభను నగరంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 నియోజక వర్గాలకు చెందిన నాయకులు, క్రియాశీలక సభ్యత్వ నమోదు వలంటీర్లు పాల్గొన్నారు. పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, జిల్లా పరిశీలకుడు వేములపాటి అజయ్ కుమార్ సమక్షంలో సభ్యత్వ నమోదు చేసిన వారిని సత్కరించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం జిల్లాలో 9500 సభ్యత్వాలు నమోదు అయితే ఈ సంవత్సరం 36వేలకుపైగా సభ్యత్వాలు నమోదు చేసినట్లు చెప్పారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గునుకుల కిషోర్ మాట్లాడుతూ వేములపాటి అజయ్ సహకారం, ప్రోత్సాహంతో జిల్లాలో అధికంగా సభ్యత్వ నమోదు చేయగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, కొట్టే వెంకటేశ్వర్లు, దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, హరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

వాడవాడలా త్రివర్ణ పతాకాల రెపరెపలు

● జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు

● కావలిలో 100 అడుగుల జెండా చరిత్రలో శాశ్వతం

జిల్లాలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పాఠశాల కమిటీ ఛైర్మన్లు, పలు శాఖల అధికారులు వివిధ చోట్ల త్రివర్ణ పతాకాలను ఎగురవేసి జెండా వందనం చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందచేశారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించి, మానవహారాలు ఏర్పాటు చేశారు. నాయకులు స్ఫూర్తివంతమైన ప్రసంగాలు చేశారు. ఆ వివరాలు...


కావలిలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య, బీద రవిచంద్ర తదితరులు



కందుకూరులో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, అల్లూరు : జెండా వందనం చేస్తున్న తహసీల్దారు లక్ష్మీనారాయణ తదితరులు


లింగసముద్రం : జాతీయ జెండా ఎగుర వేసిన ఎంపీపీ పెన్నా కృష్ణయ్య


వలేటివారిపాలెం : జెండా ఎగురవేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసింహం


బిట్రగుంట : జెండా వందనం చేస్తున్న తహసీల్దారు సురేష్‌బాబు



జలదంకి : జడ్పీ హైస్కూల్లో మొక్క నాటుతున్న టీడీపీ నాయకులు, కొండాపురం : జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ సుందరమ్మ తదితరులు


గుడ్లూరు : ఎంఈవో కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎంపీపీ పులి రమేష్



కావలి టౌన్ : ఆర్డీవో కార్యాలయ వేడుకల్లో చిన్నారుల నృత్యప్రదర్శన

కావలి, ఆగస్టు15: ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండా కావలి చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోతుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. పట్టణంలోని ట్రంకురోడ్డులో నిర్మించిన జాతీయ జెండా ఐకాన్‌ను గురువారం ఉదయం మానసిక దివ్యాంగులయిన పిల్లలతో ప్రారంభింప చేశారు. ముందుగా ఎమ్మెల్యే కావ్య, బీద రవిచంద్ర, కూటమి నేతలు ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి విద్యార్థులతో ర్యాలీగా ఐకాన్ వద్దకు చేరుకున్నారు. సుమారు 10 వేలకు మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో బీద రవిచంద్ర, ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. మండుటెండలో ఒకరిద్దరు కళ్లుతిరిగి పడిపోగా వారిని వెంటనే ఆసుపత్రికి పంపారు.

కావలిటౌన్ : ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో శీనానాయక్ అధ్యక్షతన గురువారం జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. విఘ్నేశ్వర నృత్యకళా నిలయం నాట్యాచార్యులు ముత్తంశెట్టి ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్‌కుమార్, డీఈ సాయిరాం. టీపీవో బాబూరావు, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జీ. భరత్‌కుమార్, టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఏరియా వైద్యశాలలో వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి జెండాను ఆవిష్కరించారు. జేబీ కళాశాల, విట్స్ ఇంజనీరింగ్ కళాశాలల్లో రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. డీబీఎస్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు జెండా ఆవిష్కరించారు. నలందా విద్యాసంస్థల ఛైర్మన్ ఎండీ మజహర్ గాయత్రినగర్‌లోని ప్రధాన పాఠశాలలో జరిగిన వేడుకల్లో జెండా ఆవిష్కరించారు.

కావలి రూరల్ : డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటరమణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎమ్పీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆలూరు కొండమ్మ, ఒకటవ, రెండవ పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లల్లో సీఐలు ఫిరోజ్, కొండవీటి శ్రీనివాసరావు, కాటూరి శ్రీనివాసరావులు జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు అంబేడ్కర్, జమాల్ వలీ, గోపిచంద్, వెంకటేశ్వర్లు, బాలక్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

లింగసముద్రం : మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో గురువారం ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈవో-2 శివకుమార్, పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ శివ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎం బాజీబాబులు జాతీయ జెండాలు ఎగుర వేశారు. సచివాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎస్‌ఎంసీ ఛైర్మెన్లు, సర్పంచులు జాతీయ జెండాలను ఎగుర వేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చాక్లెట్లు, స్వీట్లు, అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టీ ప్రసాద్, ఎంపీడీవో కే శ్రీనివాసులు, టీడీపీ నాయకులు అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, మద్దెల రామారావు, ముప్పరాజు వెంకటేశ్వర్లు, సీహెచ్ బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా పలు పాఠశాలల్లో దాతలు ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.

వలేటివారిపాలెం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక, జడ్పీటీసీ సభ్యురాలు ఇంటూరి భారతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అబ్దుల్‌అమీర్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో -2 మల్లికార్జునరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ బాలమహేంద్రనాయక్, విద్యుత్ స్టేషన్‌లో ఏఈ తాటికొండ మధుబాబు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం చినబాబు జెండాలు ఎగురవేశారు. టీడీపీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఆయా కార్యాలయాల్లో బాధ్యులు మువ్వన్నెల జెండా ఎగురవేశారు.

అల్లూరు : అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం మువ్వన్నెల జెండా రెపరెలాడింది. తహసీల్దారు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో జ్యోతి ఆధ్వర్యంలో ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ, సబ్‌రిజిస్ట్రారు లక్ష్మీ ప్రసన్న, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనరు ఫణికుమార్ వారి వారి కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. డీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్‌లో కూడా వేడుకలు నిర్వహించారు.

● మాదిగలకు స్వాతంత్ర్యం రాలేదు : దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందేమోకానీ మాల,మాదిగలకు ఇంకా రాలేదని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు అన్నారు. అల్లూరు పాతబస్టాండు కూడలిలో జెండాను ఆవిష్కరించిన అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దానం మాల్యాద్రి, తాటిచెట్ల వెంకటేశ్వర్లు, కప్పల వెంకటేశ్వర్లు, కప్పల నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట : బోగోలు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. తహసీల్దారు సురేష్‌బాబు, ఎంపీడీవో వెంకటసుబ్బారావు, ఎస్సై బోజ్య సిబ్బందితో జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు సన్మానం, అమరవీరులకు నివాళులు అర్పించారు. పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జెండా ఎగురవేశారు.కాగా దగదర్తి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల్లో జరిగిన వేడుకల్లో టీడీపీ సీనియర్ నేత మాలేపాటి సుధాకర్ నాయుడు, యువనేత మాలే పాటి భానుచందర్ నాయుడు పాల్గొన్నారు. దగదర్తి, కట్టుబడిపాలెం విద్యార్థులకు వారు సొంత నిధులతో ఐడీ కార్డులు పంపిణీ చేశారు. దగదర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు.

జలదంకి : తహసీల్దారు హేమంత్‌కుమార్ తన కార్యాలయంలోనూ, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జీ వెంకటరమణయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ఆదిలక్ష్మి, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోలు శ్రీధర్, నాగేశ్వరరావులు తివర్ణపతాకాలను ఎగురవేశారు. బ్రాహ్మణక్రాక హైస్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచు ఇండ్ల సుదాకర్‌లు ముఖ్యఅతిథిలుగా హాజరై తివర్ణపతాకాన్ని ఎగురవేశారు. జలదంకి జడ్పీపాఠశాలలో విద్యాకమిటీ ఛైర్మన్ మారుబోయిన సుందరయ్య జాతీయజెండాను ఎగురవేయగా టీడీపీ నాయకులు మదురెడ్డి, మాలకొండారెడ్డిలు ముఖ్యఅతిథులు పాల్గొన్నారు.జమ్మలపాలెంలోని శ్రీసాయిస్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో ఛైర్మన్ దశరదరామిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

కొండాపురం : తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుందరమ్మ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో బ్రహ్మయ్య, మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఎంఈవోలు రవికుమార్, ఆనందరావు, పోలీస్‌స్టేషన్‌వద్ద ఎస్‌ఐ మహేంద్ర జాతీయజెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో స్థానిక ప్రజాప్రతినిధులు జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. విద్యార్థులకు స్వీట్లు, మిఠాయిలు పంచిపెట్టారు.

ఉలవపాడు : రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లావణ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బాజీరెడ్డి, ఉలవపాడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి నాగలక్ష్మి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో హాజరై చూపరులను ఆకట్టుకున్నారు.

కందుకూరు : పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని పలుచోట్ల జరిగిన వేడుకల్లో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత టీడీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఆయన ఏరియా ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, బీఆర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఇక్బాల్, పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వాసవీ క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల స్కూల్‌లో రవ్వా శ్రీనివాసులు జెండా ఆవిష్కరించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కలిగిరి : స్థానిక జెడ్పీ హైస్కూల్,ఎంపీడీవో, తహసీల్దారు కార్యాలయాల్లో ఎంపీపీ మెట్టుకూరు శిరీష, ఏపీ స్టేట్ పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డిలు జెండా ఎగురవేశారు. కలిగిరి సచివాలయంలో కార్యదర్శి చెంచుక్రిష్ణయ్య జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దారు బాలకిషోర్, ఎంపీడీవో రంగసుబ్బరాయుడు, సర్పంచు రాగి దివ్య, టీడీపీ నేతలు బిజ్జం కృష్ణారెడ్డి, యల్లకరర సతీష్, చుండి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వర్ణలత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజశేఖర్, ఎంఈవో కార్యాలయంలో ఎంపీపీ పులి రమేష్, గుడ్లూరు హైస్కూల్‌లో విద్యాకమిటీ ఛైర్మన్ రామిశెట్టి మహేంద్ర జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు గోవర్ధన్, హైస్కూల్ హెచ్ఎం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో ఆర్డీవో మధులత జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీధర్, వీఆర్వోలు పాల్గొన్నారు. జలవనరుల శాఖ కార్యాలయంలో ఈఈ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ వెంకటరమణమ్మ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో, వెలుగు కార్యాలయాల్లో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జనసేన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వేణుగోపాల్, పోలీసుస్టేషన్ ఆవరణలో సీఐ గంగాధరరావు జెండా ఎగురవేశారు. ఏబీసీడబ్ల్యూవో కార్యాలయంలో బీసీ సంక్షేమ సహాయ సంక్షేమాధికారి శ్రీదేవి, ఏఎస్‌డబ్ల్యూవో కార్యాలయంలో ఎస్సీ సంక్షేమ అధికారి బ్రహ్మానందాచారి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎంఏవో కిషోర్, మార్కెటింగ్ యార్డు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎక్సైజ్ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, అటవీశాఖ, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం, విద్యుత్ శాఖ కార్యాలయం, ఐకేపీ కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్, ట్రెజరరీ కార్యాలయాల్లో, సచివా లయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

చేజర్ల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో విజయలలిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ప్రభాకర్, తహసీల్ధారు కార్యాలయంలో తహసీల్దారు రమణారావు, చేజర్ల పీహెచ్‌సీలో వైద్యురాలు మెహబత్, పీఏసీఎస్‌లో సొసైటీ అధ్యక్షుడు బూదళ్ల వీరరాఘవరెడ్డి, వ్యవసాయయశాఖ కార్యాలయంలో ఏవో శశిధర్, స్థానిక లుంబినీ విద్యాలయంలో కరస్పాండెంట్ రమేష్, చిత్తలూరు పీఎచ్‌సీలో సర్పంచి విజయమ్మ జెండా ఎగురవేశారు.

కలువాయి: కుల్లూరు సచివాలయంలో మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో సర్పంచు పెంచలమ్మ, నాయకులు చల్లా శ్రీనివాసులరెడ్డి, అల్లంపాటి వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు. కలువాయి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 500 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం అబ్బాస్ ఆలీ, నాయకులు చల్లా రఘురామిరెడ్డి, గడ్డం కిషోర్‌రెడ్డి, చల్లా శివారెడ్డి, ఎస్‌ఎంసీ కమిటీ ఛైర్మన్ కలువాయి మహేష్ పాల్గొన్నారు.

ఏఎస్ పేట: తహసీల్దారు కార్యలయంలో తహసీల్దారు శ్రీరామకృష్ణ, ఎంపీడివో కార్యాలయంలో ఎంపీపీ పద్మజారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ప్రసాద్‌రెడ్డి, నాయబ్‌రసూల్, దర్గాలో ఈవో మహ్మమద్ హాసేన్, పీహెచ్‌సీలో మంజుల, ఏఎస్ పేట సచివాలయంలో సర్పంచ్ తాజున్నీసాబేగంలు జాతీయ పతాకం ఆవిష్కరించారు.

మర్రిపాడు: మండలకేంద్రంలోని ఎంపీడీవో, తహశీల్దారు, పోలీస్ స్టేషన్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

సంగం: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సోమ్లా నాయిక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మావతమ్మ, ఎంపీడీవో గోపీ, సర్కిల్ కార్యాలయంలో సీఐ వేమారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నాగార్జునరెడ్డి, ప్రభుత్వ వైద్యశాల్లో వైద్యాధికారి శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ బీవీ కృష్ణ, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ శ్రీనివాసులురెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే వెంగారెడ్డిపాళెంలో సర్పంచి ఆనం ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అనంతసాగరం: ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సంపూర్ణమ్మ, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు వరప్రసాద్, గ్రంథాలయం వద్ద ఎంపీటీసీ అల్లంపాటి సుధాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. రేవూరు ఉన్నత పాఠశాలలో ఏపీజీబీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బోయిళ్ల జనార్ధన్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మల్లికార్జున పాల్గొన్నారు.

వింజమూరు : మండల కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. సుబ్రహ్మణ్య నవోదయ అకాడమీ నిర్వాహకులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

వరికుంటపాడు: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎస్‌ఎండీ హుస్సేన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ తిరుపతయ్య, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో షావుద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెంకటలక్ష్మమ్మ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): తహసీల్దారు, ఎంపీడీవో, వ్యవసాయ, ఎంఈవో, ఉపాధి హామీ, పోలీస్‌స్టేషన్‌లతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అధికారులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. స్థానిక సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు 300 అడుగుల జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి దుత్తలూరు సెంటర్‌లోని జాతీయ రహదారిపై మానవహారం ఏర్పాటు చేశారు.

ఉదయగిరి రూరల్: పట్టణ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయాధికారి అంజయ్య, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎం.సుభద్ర, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శ్రీనివాసులు, మండలంలోని కొండాయపాళెం సచివాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మస్నేటి వెంకటరెడ్డి జాతీయ జెండా ఎగురవేసి, విద్యా ర్థులతో ర్యాలీ నిర్వహించారు. అలాగే పోలీసుస్టేషన్, వ్యవసాయ, వెలుగు, సబ్ రిజిస్ట్రార్, ఆర్టీసీ డిపో, మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలల తోపాటు అన్ని శాఖల్లో ఆయా శాఖల అధికారులు జెండాలు ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. గండిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఐటీడీపీ నియోజకవర్గ కన్వీనర్ రెడ్డిబత్తిన ఉమాసాయిరాం ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున నగదు అందజేశారు. జీ.అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాల పారిశుధ్య కార్మికురాలు లక్ష్మమ్మను ఉపాధ్యాయులు బాబురెడ్డి, ఫణిరాజ్‌లు సన్మానించారు. ఉదయగిరి ఉన్నత పాఠశాలలో ఎస్‌ఎంసీ ఛైర్మన్ షేక్ మహబూబ్‌బాషారూ.35 వేల విలువైన బహుమతులు పంపిణీ చేశారు.

సీతారామపురం: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో సర్పంచి కొడవటికంటి భాగ్యకుమారి జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీతారామపురం ఎంపీటీసీ తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, దేవర వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ పాల్గొన్నారు.










ఉలవపాడు : త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ లావణ్య


మర్రిపాడు : జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి


వింజమూరులో విద్యార్థుల ర్యాలీ


కావలి రూరల్ : ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ తదితరులు


సీతారామపురం: జాతీయజెండాకు సెల్యూట్ చేస్తున్న అధికారులు, నాయకులు

Captions of the right-column photographs (in order):

ఆత్మకూరు: తహసీల్దారు కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఆర్డీవో మధులత

కలువాయి : జెండా ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం

ఏఎస్ పేట: ఎంపీడీవో కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న అధికారులు

సంగం: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఇరిగేషన్ అధికారి, సిబ్బంది

అనంతసాగరం: బహుమతులు అందిస్తున్న ఏపీజీబీ మేనేజర్

ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జెండా వందనం చేస్తున్న న్యాయాధికారి అంజయ్య తదితరులు

వరికుంటపాడు: పెద్దిరెడ్డిపల్లిలో నిర్వహించిన ర్యాలీ

నేడు లక్ష కుంకుమార్చన

కావలి, ఆగస్టు 15: రాజువారి చింతలపాలెంలోని విజయదుర్గ ఆస్థానపీఠంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించనున్నట్లు పీఠం వ్యవస్థాపకుడు పత్తి వీరబ్రహ్మయ్యస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనే భక్తులకు పూజా సామగ్రి కూడా ఉచితంగా ఇస్తామన్నారు. మధ్యాహ్నం అన్నదానం ఉంటుందని తెలిపారు.

ఎస్‌ఐ బాజీరెడ్డికి ప్రతిభా అవార్డు

ఉలవపాడు : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఎస్సై బాజీరెడ్డికి ఉత్తమ ప్రతిభా పురస్కారం, ప్రశంసా పత్రాన్ని జల్లా ఎస్పీ జీ కృష్ణకాంత్ అందచేశారు. గురువారం నెల్లూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డును అందచేశారు.

విద్యాభివృద్ధికి దాతల చేయూత

వరికుంటపాడు, ఆగస్టు 15: పెద్దిరెడ్డిపల్లి ఉన్నతపాఠశాలలో గురువారం నూతన భోజనశాలను ప్రారంభించారు. దాతలు బొబ్బా వెంకటసుబ్బారావుతో మరో పది మంది దాతలు రూ.2.50లక్షలతో ఈ భోజనశాలను నిర్మించారు. దాతలను గ్రామస్థులు, ఉపాధ్యాయులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అలాగే కార్యాలయ గదికి నెల్లూరులో నివాసం ఉండే షేక్ ఖాజావలి రంగులు వేయించారు. వీరితో పాటు ఆంగ్ల ఉపాధ్యాయుడు రావిళ్ల నాగార్జున గతేడాది పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.10వేల ప్రోత్సాహక నగదు అందజేశారు. అదే గ్రామానికి చెందిన పచ్చవ చినవెంగయ్య పాఠశాలతో పాటు సమీప నార్త్‌కొండాయపాళెం, విరువూరు ఉన్నత పాఠశాలలకు రూ.10వేలు చొప్పున విద్యార్థుల బహుమతులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చలపతి, సర్పంచ్ అరవ మహేష్, టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి నాదిండ్ల రాజేంద్ర, ఏఎంసీ ఛైర్మన్ చినవాయబ్ రసూల్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల పంపిణీ

సంగం, ఆగస్టు 15: సిద్దీపురం అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామానికి చెందిన గుడిపల్లి విలసిత తల్లిదండ్రులు గురువారం 10 ప్లాస్టిక్ కుర్చీలను పంపిణీ చేశారు.

ఉత్తమ సీహెచ్‌వోగా శ్రీనివాసరావు


లింగసముద్రం : లింగసముద్రం పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ అధికారి గుంటుపల్లి శ్రీనివాసరావును జిల్లా స్థాయి ఉత్తమ కమ్యూనిటీ అధికారి అవార్డుకు ఎంపిక య్యారు. గురువారం నెల్లూరులో డీఎంహెచ్‌వో పీ పెంచలయ్య శ్రీనివాసులకు ప్రశంసాపత్రం అందజేశారు. ఇదే పీహెచ్‌సీ పరిధిలోని పెంట్రాల గ్రామంలో పనిచేస్తున్న షేక్ ఆలీషాకు ఉత్తమ ఆశాకార్యకర్తగా డీఎంహెచ్‌వో ప్రశంసాపత్రం అందజేశారు. వీరిని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివ, సిబ్బంది అభినందించారు.

నేటి నుంచి ఉత్సవాలు

ఉదయగిరి రూరల్: కృష్ణంపల్లి సీతారామచంద్ర ఆలయంలో శుక్రవారం నుంచి మంగళవారం వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

బదిలీఒ అయిన సీఐకి సన్మానం

సంగం, ఆగస్టు 15: స్థానిక సర్కిల్ సీఐ వేమారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న రవినాయక్‌ను నెల్లూరు వీఆర్‌కు బదిలీ చేశారు. బదిలీపై వెళ్తున్న రవి నాయక్‌ను గురువారం నూతన సీఐ వేమారెడ్డి, సర్కిల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.


సీఐ రవినాయక్‌ను సన్మానిస్తున్న నూతన సీఐ, సర్కిల్ ఎస్‌ఐలు

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

చేజర్ల, ఆగస్టు 15: పోలీస్ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డీఎస్పీ వేణగోపాల్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి క్రైమ్ వివరాలను ఎస్‌ఐ ప్రభాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ప్రభాకర్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



కార్పొరేషన్ కార్యాలయంలో
జాతీయ జెండాకు వందనం చేస్తున్న మేయర్, కమిషనర్



పోలీసు కార్యాలయంలో
జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పీ కృష్ణకాంత్, అధికారులు



వాత్సల్యలో వేడుకలు



కోవూరు : గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

అభివృద్ధిలో భాగస్వాములు కండి

• ప్రజలకు కలెక్టర్ ఆనంద్ పిలుపు • కలెక్టరేట్‌లో జెండా వందనం

నెల్లూరు(హరనాథపురం/వైద్యం), ఆగస్టు 15 : జిల్లా అభి వృద్ధిలో ప్రజలు భాగస్వాములుకావాలని కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని 100 అడుగుల స్థూపం మీద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆయన గురువారం ఉదయం ఆవిష్కరిం చారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పిలుపునిచ్చారు. ఎందరో మహనీయుల త్యాగఫ లంతో సిద్ధించిన స్వాతం త్ర్య ఫలాలు దేశ ప్రజలందరూ పొందుతున్నారని, ఆ మహనీయులను స్మరించుకుంటూ వారి చూపిన సన్మార్గంలో పయనించి ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బోర్డుపై కలెక్టర్, అధికారులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సాంబ శివారెడ్డి, డీసీవో గురప్ప, సమచార పౌర సంబంధ అధికారి సదారావు తదితరులు పాల్గొన్నారు. ● జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలో బిజినెస్ మేనేజర్ వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కేఏసీ ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసులు 40 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● జనహిత- వాత్సల్య అనాథ శరణాలయంలో ఆర్గ నైజింగ్ కార్యదర్శి జీవీ సాంబశివరావు జాతీయ పతాకావి ష్కరణ చేశారు. ఏపీజీబీ బాలాజీనగర్‌శాఖ ఆధ్వర్యంలో ఏసీ నగర్‌లోని మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందచేశారు. బ్యాంకు మేనేజర్ జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

● ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మధుతోపాటు నేతలు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉడతా వెంకట్రావు యాదవ్, బాల సుధాకర్, సురేష్, ఫయాజ్, సంజయ్‌కుమార్, మోహన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

● ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో మేనేజింగ్ కమిటీ రాష్ట్ర సభ్యుడు రవి, కోశాధికారి సురేష్‌కుమార్ జైన్, దాసరి రాజేంద్రప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. విశ్వమాత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కల్యాణ్, రాధా, సుబ్రహ్మణ్యం సహకారంతో పిల్లలకు పౌష్టికాహారం అందించారు.

● నారాయణ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. నారాయణ నర్సింగ్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఏయిర్ ఫోర్స్ మాజీ అధికారి శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. వైద్యులు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కళాశాల డీన్ డాక్టర్ ఇందిర, ప్రిన్సిపాల్ వనజకుమారి పాల్గొన్నారు.

● ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్ జాతీయ జెండా ఎగురవేశారు. పలువురు వైద్యులకు ప్రశంసపత్రాలు అందించారు.

● ఏపీ ఎన్‌జీవో కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మన్నెపల్లి పెంచలరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఆంజనేయ వర్మ, వెంకటస్వామి, రామకృష్ణ, కృష్ణకుమార్ పాల్గొన్నారు.

● ఆజాద్ సెంటర్‌లో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్ అహ్మద్ జెండా ఎగురవేశారు. సీపీఐ నేతలు సయ్యద్ సిరాజ్, అజీజ్ అహ్మద్, షానవాజ్, ఫయాజ్, మున్నా పాల్గొన్నారు.

కోవూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఐ హైమారావు, ఎస్‌ఐ రంగనాథ్‌గౌడ్, తహసీల్దారు నిర్మలానంద బాబ, ఎంపీడీఓ శ్రీహరి, ఎంపీపీ తుమ్మలపెంట పార్వతి, జడ్పీటీసీ కవరగిరి శ్రీలత, సర్పం చు విజయ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయాధికారిణి చైతన్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ముత్తుకూరు : అదాని కృష్ణపట్నం పోర్టులో సీఈవో జీజే రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరిపాలన భవనంలో అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, అదాని వరల్డ్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సిరియాల సత్యనారాయణ జాతీయ జెండాను ఎగరవే శారు. ఈ కార్యక్రమంలో సీఓఓ రాజన్‌బాబు, జి వేణుగో పాల్, మృత్యుంజరామ్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం : ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు,



కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ఆనంద్

విద్యాసంస్థలు, బ్యాంకులు, పార్టీల కార్యాలయాలలో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ఈ కార్యక్రమాలలో నగర కమిష నర్, తహసీల్దారు, ఎంపీడీఓ, వైద్యాధికారులు, ఏపీఎం, సీఐ, ఎంఈఓలు, వెటర్నరీ ఏడీ, వైద్యులు, పీఆర్ (ప్రాజెక్టు) ఏఈలు, డీఈలు, హెచ్‌ఎంలు, సర్పంచులు, స్కూలు కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. రామచంద్రాపురం ప్రాథమి కోన్నత పాఠశాలలో విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది.

కొడవలూరు: నార్తురాజుపాళెంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రముఖ పారిశ్రామికవేత్త పోలంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నగదు బహుమతులు అందించారు. అనంతరం కళాశాల ల్యాబ్‌కు సూమారు రూ. 3లక్షల ఆర్థిక సహాయం అంద చేశారు. రమేష్ విద్యాకిట్లు పంపిణీ చేశారు. గుండాలమ్మ పాళెంలో టీడీపీ అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, గ్రామ సర్పంచ్ కోటంరెడ్డి దివ్యరెడ్డి జెండాను ఎగురవేశారు.

మనుబోలు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సిహెచ్ సుబ్బయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ అజయ్‌కుమార్, పీహెచ్‌సీలో వైద్యురాలు గేయపూజిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో హృదయ స్పందన ట్రస్టు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు అశోక్ పిల్లలకు ఐడీ కార్డులు, దుస్తులు, భోజనం పంపిణీ చేశారు.

తోటపల్లి గూడూరు: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు పద్మావతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ జంపానీ కుమార్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పొదలకూరు : తహసీల్దారు కార్యాలయంలో తహసీ ల్దారు సారంగపాణి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాంబాబు, ఎస్‌ఐ రామకృష్ణ, సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరిం టెండెంట్ డాక్టర్ ప్రసాద్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ శోభమ్మ, టీడీపీ కా ర్యాలయంలో మండ ల అధ్య క్షుడు తల చీరు మస్తాన్‌బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికా ర్జున్ నాయుడు తదితర చోట్ల జాతీయ జెండా ఎగురవేశారు.

● **నెల్లూరు (క్రైం) :** జిల్లా పోలీ సు కార్యాలయంలో, ఎస్పీ క్యాంపు కార్యా లయంలో ఎస్పీ జీ కృష్ణకాంత్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అధికారులు, సిబ్బంది అన్యాయాలను, అక్రమాలను అరికట్టి, శాంతి భద్రతలను కాపాడాలని సూచించారు.

● బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో వేడుకలు జరిగాయి. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి దయాకర్‌రెడ్డి, నాయకులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి ఆంజనేయరెడ్డి, నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● స్వాతంత్ర్య ఫలాలు ప్రజలందరికీ అందాలన్నదే జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ లక్ష్యమని జనసేనపార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ అన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన జెండా ఎగురవేశారు. జనసేన సభ్యత్వ నమోదులో పాల్గొన్న కార్యకర్తలకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, శశి, సుందర్‌రామిరెడ్డి, కిషోర్, లాయర్ శ్రీరామ్ పాల్గొన్నారు. నగర పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షు డు సుజయ్‌బాబు, నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, సుందర రామిరెడ్డి, కోలా విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్ : కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ స్రవంతితో కలిసి కమిషనర్ సూర్యతేజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు.

● నెల్లూరు రూరల్ తహసీల్దారు, ఎమ్పీడీవో, పోలీస్‌స్టేషన్లలో జెండాను ఎగురవేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షుడు కుంచాల విజయభాస్కర్‌ను ఉత్తమ సేవకుడిగా గుర్తించి మంత్రి పొంగూరు నారాయణ ప్రశంసా పత్రాన్ని అందించారు.

● నగరంలోని ప్రగతి మహా విద్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అల్లీపురంలోని ప్రభుత్వ హైస్కూల్లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



తోటపల్లిగూడూరు : విద్యార్థులకు గుర్తింపు కార్డులు ఇస్తున్న ఎంఈవో



పొదలకూరు : తహసీల్దారు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దారు సారంగపాణి

విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలు

నెల్లూరు (విద్య), ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని నగరంలోని విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహిం చారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో రామారావు జాతీయ జెండా ను ఎగురవేసి గౌరవ వందనం చేశా రు. సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జెండా పండుగ

● డీకే ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ గిరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థి నుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టు కున్నాయి. వైస్‌ప్రిన్సిపాల్ రమణ రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

● విశ్వసాయి జూనియర్ కళాశాలలో చైర్మన్ సత్యనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. వైస్ చైర్మన్ కృష్ణమోహన్, చైర్‌పర్సన్ ఎస్ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.



ఓవెల్ విద్యాసంస్థలో..

● సరస్వతినగర్ డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థల్లో జీఎం రామ్మూర్తి నాయుడు జెండాను ఎగురవేశారు. విద్యార్థులు స్వాతం త్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్స్ జాస్మిన్, నాగేంద్ర, మణిమాల, ఉపాధ్యాయు లు, సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ మేధా పాఠశాలలో..

● రెయిన్‌బో సీబీఎస్‌ఈ పాఠశాలలో డైరెక్టర్ పద్మా సుబ్రహ్మణ్యం జెండాను ఎగుర వేశారు. ప్రిన్సిపాళ్లు యాని గోవకుమార్, అరుణ స్వయంప్రభ, వైస్ ప్రిన్సిపాళ్లు సురేఖారెడ్డి, పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.

● నవాబుపేట రవీంద్రభారతి పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో డాక్టర్ చైతన్యకుమార్, డీన్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు నిరుపమ, అకడమిక్ ఇన్‌చార్జి సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.

● ఓవెల్ విద్యాసంస్థల్లో విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్స్, యోగ, కరాటే, ఫ్యాన్సీడ్రస్, హరాప్స్‌డాన్స్ వంటి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్ వేణు, సీఈవో ప్రమీలా, జీఎం మహదేవయ్య, ఈడీ బాలు, డీజీఎం శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు రఫీ, రమణయ్యనాయుడు, మీనాక్షి, ఏజీఎం హర్ష, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

● పెద్దబజారు శ్రీమేధా స్కూల్‌లో కరస్పాండెంట్ కొండారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బాలబాలికల కు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

● బీవీనగర్ కేఎస్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో మేయర్ స్రవంతి, కమిషనర్ ఎం సూర్యతేజలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్‌కు, క్రీడాకారులకు జెండాలు, బ్యాడ్జీలతోపాటు మిఠాయిలు పంపిణీ చేశారు.

● **నెల్లూరు (వెంకటేశ్వరపురం) :** పోలీసు కవాతు మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా అటవీశాఖ శకటానికి ద్వితీయ బహుమతి లభించింది. రాష్ట్ర మంత్రి నారాయణ నుంచి జిల్లా అటవీశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్ బహుమతి అందుకున్నారు.

● **నెల్లూరు(వ్యవసాయం) :** చేనేత, జౌళిశాఖ ఏడీ కార్యాలయంలో ఏడీ వరప్రసాద్, ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమా గోపాల్, పద్మశాలి సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు రామనాథం, జాతీయ చేనేత ఐక్యవేదిక సభ్యుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

● నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)లో ప్రోగ్రాం కోఆర్డినేటర్ జీ లలితా శివజ్యోతి, శాస్త్రవేత్తలు లోకేష్‌బాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, విజయకుమార్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

● **నెల్లూరు (సాంస్కృతికం) :** భక్తవత్సలనగర్‌లోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ భవనంలో పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఎం గౌస్, మూర్తి, బాబురెడ్డి, షేక్ ఖాసిం పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులకు చిన్నారి నల్లంగు ఉజ్వల జ్యోతి వినూత్నంగా కళా నివాళులు అర్పించింది. 77 మంది స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలతో మహా వృక్షాన్ని చిత్రించింది. నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో 2వ సంవత్సరం బీటెక్ చదువుతున్న ఆమె గతంలో రావి ఆకులపైన, నాణేలపైన, నెమలి ఈకలపైన ఇలాంటివి చిత్రించి ఎన్నో అవార్డులు పొందింది.



బుచ్చిరెడ్డిపాళెం : నగర పంచాయతీ కార్యాలయంలో జెండాకు వందనం



జనసేన కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణలో వేములపాటి అజయ్



బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో నాయకులు



ఇందిరాభవన్‌లో జెండా వందనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

భక్తిశ్రద్ధలతో పవిత్రాల సమర్పణ

నెల్లూరు (సాంస్కృతికం), ఆగస్టు 15: తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో గురువారం ఉదయం తిరుమంజనం, హోమాలు జరిగాయి. అనంతరం ఉత్సవమూర్తులకు, దేవస్థానంలోని రంగనాథస్వామి, ఉపాలయాల్లోని దేవతామూర్తులకు పవిత్రాలు సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది పర్యవేక్షించారు. ఉదయం ఆలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వైద్యులు, నర్సులకు రక్షణ కల్పించాలి

నెల్లూరు(వైద్యం), ఆగస్టు 15: కోల్‌కతాలో వైద్య రాలిపై హత్యాచారం దారుణమని స్త్రీవిముక్తి సంఘటన, పీడీఎస్‌యూ నేతలు ఆందోళన వ్యక్తంచేశారు. ఆయా సం ఘాల ఆధ్వర్యంలో గురువారం నగరంలోని గాంధీ బొమ్మ వద్ద నిరసన తెలిపారు. స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి కొండమ్మ మాట్లాడుతూ కోల్‌కతా ఘటనలో నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని, వైద్యులు, నర్సులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయక కార్యదర్శి సునీత ముత్తు, భానుమతి, శరవరణ్, మనోజ్, పవన్ పాల్గొన్నారు.

నెల్లూరు క్లబ్ సుధాకర్‌రెడ్డి ప్యానల్ సొంతం

● ఉత్కంఠగా ఎన్నికలు

నెల్లూరు (సాంస్కృతికం), ఆగస్టు 15 : నగరంలోని నెల్లూ రు క్లబ్ ఎన్నికల పోలింగ్ గురువారం ఉత్కంఠభరితంగా సాగిం ది. పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించిం ది. మొత్తం 1850 ఓట్లకుగాను 1075 ఓట్లు పోలయ్యాయి. అనం తరం కౌంటింగ్ నిర్వహించారు. నెల్లూరు క్లబ్ కార్యదర్శి పొన్నవో లు సుధాకర్‌రెడ్డి 750 ఓట్లతో ఘన విజయం సాధించారు. ఆయ న ప్యానెల్‌కు కొండేటి శివప్రసాద్‌రెడ్డి అధ్యక్షుడిగా 354ఓట్లు, ఉపాధ్యక్షుడిగా వీ అశోక్ 434 ఓట్లతో ఎన్నికయ్యారు. మిగిలిన ప్యానెల్ సభ్యులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు. రూరల్ ఎమ్మె ల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరుడు గిరిధర్‌రెడ్డి, సినీ నటుడు రోహిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళీధర్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మెక్లెన్స్ క్లబ్ మాజీ కార్యదర్శి మేనకూరు సీతారామిరెడ్డి, న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, హైటెక్ ఫార్మా ఎండీ రమణారెడ్డి, ఆర్యవైశ్య నేతలు కొండా ప్రవీణ్, పీఎస్‌ఆర్ రాము, టీడీపీ నేత వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, తదితర ప్రముఖులు ఓటుహక్కు వినియోగించుకున్నారు.

వెంకయ్యనాయుడిని కలిసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

వెంకటాచలం, ఆగస్టు 15: జిల్లా పర్యటనలో భాగంగా వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఉన్న పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనా యుడిని గురువారం సాయంత్రం సర్వే పల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, టీడీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్, బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఆరుముళ్ల మురళీ, స్థానిక ఎన్డీఏ కూటమి నేతలున్నారు.



వెంకయ్యనాయుడితో మాట్లాడుతున్న సోమిరెడ్డి

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : ఎంపీ వేమిరెడ్డి

కోవూరు, ఆగస్టు 15: రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి అన్నారు. లేగుంటపాడు గ్రామంలో గురువారం ఆయన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డితో కలిసి వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో చంద్రబాబునాయుడు సమస్యలన్నింటినీ అధిగమించి అభివృద్ధి పరుస్తారన్నారు. తమ సంస్థ నెల్లూరు పార్లమెంటు, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వికలాంగులందరికీ ట్రైసైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. సైకిళ్ల మరమ్మతుల్ని కూడా సొంత నిధులతోనే చేపడతామన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జెట్టి రాజగోపాలరెడ్డి, ఇంతా మల్లారెడ్డి,వీరేంద్ర, చెముకుల కృష్ణచైతన్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సోమిరెడ్డిపై కాకాణి తప్పుడు ప్రచారం : గుమ్మడి

వెంకటాచలం, ఆగస్టు 15: ప్రజా సమస్యలు పట్టించుకోకుండా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై తప్పుడు ప్రచారాలు చేయడమే మాజీ మంత్రి కాకాణి పనిగా పెట్టుకున్నారని టీడీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్ విమర్శించారు. మండలంలోని అనికేపల్లి గ్రామంలో గురువారం టీడీపీ నేతలతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడారు. వైసీపీ నాయకులు గిరిజనులను అడ్డం పెట్టుకొని కట్టుకథలు అల్లుతున్నారని, ఎమ్మెల్యే సోమిరెడ్డిని, ఆయన కుమారుడు రాజగోపాల్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్థసారధినాయుడు, రవీంద్ర, బ్రహ్మయ్య, దామోదర్, మనోహర్, కిషోర్, కిష్టయ్య, పుట్టయ్య, నిరంజన్, మౌలాలి, మస్తాన్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

గిరిజనుల ఉసురు కాకాణికి తగలక తప్పదు

గిరిజనుల ఉసురు మాజీ మంత్రి కాకాణికి, అతని అనుచరులకు తప్పకుండా తగులుతుందని అనికేపల్లి గిరిజనులు అన్నారు. అనికేపల్లి పంచాయతీలో గురువారం వారు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో తమ గిరిజనుల పొలాల్లో, సర్వేపల్లి రిజర్వాయర్‌లో విచ్చలవిడిగా వైసీపీ నాయకులు గ్రావెల్‌ను కొల్లగొట్టి దోచుకుని టీడీపీపైన నిందలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై తప్పుడు ప్రచారాలు, విమర్శలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో అనికేపల్లి గిరిజనులు మేకల శేషయ్య, గడ్డం సుబ్బరత్నమ్మ, శేషయ్య తదితరులున్నారు.

చెత్తబుట్టల పంపిణీ

మనుబోలు, ఆగస్టు 15: గ్రామంలో ఎక్కడపడితే అ క్కడ చెత్త వేయకుండా చెత్తబుట్టల్లో వేసి చెత్తబండికి అం దజేయాలని ఇన్‌చార్జి సర్పంచు తిక్కవరపు వెంక టేశ్వర్లు రెడ్డి మహిళలను కోరారు. మండలంలోని పిడూరు గ్రామం లో ప్రభుత్వం అందించిన చెత్తబుట్టలను గురువారం గ్రా మస్థులకు అందజేశారు. తడి, పొడిచెత్తను వేరువేరుగా రెండు బుట్టల్లో నింపి చెత్తబండిలో వేయాలని కార్యదర్శి కృష్ణవేణి మహిళలకు అవగాహన కల్పించారు.

టీడీపీ కార్యాలయం ప్రారంభం

ఇందుకూరుపేట, ఆగస్టు 15: మండలంలోని కుడితిపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగు దే శం పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, మండల అధ్యక్షుడు వేళ్ల వీరేందర్‌నాయుడు గురువారం ప్రారంభిం చారు. నాయకులు శాలువా కప్పి ఆయనను సత్కరించా రు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్య దర్శి చెంచుకిషోర్‌యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు సింధూర కృష్ణ, అప్పన శ్రీనివాసులు, మెట్ట శ్రీనివాసులు రెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థినికి పూర్వ విద్యార్థి చేయూత


విడవలూరు, ఆగస్టు 15: స్థానిక హైస్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని మడపర్తి మోహన్‌శ్రీకి పాఠశాల పూర్వ విద్యార్థి సోమవరపు జనార్దన్ చేయూత నిచ్చారు. గతంలో విద్యార్థినికి ఇచ్చిన మాట ప్రకారం ఆమె పేరిట రూ.75వేలు పోస్టాఫీసులో ఫిక్సిడ్ డిపాజిట్టు చేసి ఆ బాండ్‌ని, పుస్తకాలను పూర్వవిద్యార్థి దేవళ్ల శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగా విద్యార్థినికి అంద జేశారు. దీంతో అందరూ హర్షం వ్యక్తం చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నెల్లూరు(క్రైం), ఆగస్టు 15: ఆత్మకూరు బస్టాండు ప్లై ఓవర్ బ్రిడ్జి కింద గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు... 35 నుంచి 40 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడు. మృతదేహంపై సిమెంటు రంగు టీషర్టు, బులుగు రంగు లోయర్ ఉన్నాయి. ఛాతీపై బీ కు మారి అని పచ్చబొట్టు ఉంది. నవాబుపేట పోలీసులు మృ తదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించామని ఇన్‌స్పెక్టర్ షేక్ అన్వర్‌బాషా తెలిపారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 తిరుపతి జిల్లా వార్తలు
శుక్రవారం 16 ఆగస్టు 2024


తిరుపతి రైల్వేస్టేషన్ వద్ద గాంధీ వేషధారికి జెండాను అందజేస్తున్న చిన్నారి


జాతీయ పతాకంతో విద్యార్థినుల విన్యాసం


టీటీడీ నిర్వహించిన వేడుకల్లో అలరించిన ఎన్‌సీసీ విద్యార్థిని గుర్రపుస్వారీ

కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రజాభివృద్ధే ధ్యేయం!

● అధికార యంత్రాంగానికి మంత్రి ఆనం పిలుపు

తిరుపతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రజల అభివృద్ధే ధ్యేయంగా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు.అన్ని ప్రభుత్వ శాఖలూ సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి 100 రోజుల మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం తిరుపతిలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జిల్లా ప్రజలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పగ, ప్రతీకారాలు, శతృత్వం అనేది లేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందాల్సి వుందన్నారు. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు.ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తామని, ఈ ఏడాది 555 ఎకరాల్లో మల్బరీ సాగును లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రానున్న వంద రోజుల్లో జిల్లాలో 7687 పక్కా ఇళ్ళు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.తెలుగుగంగ పథకం కింద జిల్లాలో కొత్తగా 19,299 ఎకరాల ఆయకట్టు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో మొత్తం మూడు జాతీయ రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కాలూరు క్రాస్ నుంచీ రేణిగుంట వరకూ సిక్స్ లేన్ తిరుపతి బైపాస్ రోడ్డు, రేణిగుంట నుంచీ చెన్నైకి ఫోర్ లేన్ రోడ్డు విస్తరణ పనులు త్వరలో మొదలవుతాయన్నారు.జిల్లాలో తమ శాఖ పరిధిలో వున్న1023 దేవాలయాల అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.చెన్నై-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలో కృష్ణపట్నం ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలో భాగంగా చిల్లకూరు, కోట మండలాల్లోని 2500 ఎకరాల్లో రూ. 1147 కోట్లతో ప్రపంచ ప్రామాణిక సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి వివరించారు. ఇక్కడ రూ. 8 వేల కోట్ల పెట్టుబడులతో సుమారు 50 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశముందన్నారు. వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పరిధిలోని తొట్టంబేడు, బీఎన్ కండ్రిగ మండలాల్లో 2627 ఎకరాల్లో రూ. 423 కోట్లతో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నామని, తద్వారా రూ. 19,700 కోట్ల పెట్టుబడులతో 42 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశముందన్నారు.అనంతరం పోలీసు బలగాల నుంచీ మంత్రి గౌరవ వందనం స్వీకరించారు.వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. కాగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, పోలీసు జాగిలాల విన్యాసాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కలెక్టర్ సంజామల వెంకటేశ్వర్, జేసీ శుభమ్ బన్సాల్, ఎస్పీ సుబ్బరాయుడు, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నానీ, ఎమ్మెల్సీలు సిపాయి సుబ్రమణ్యం, బల్లి కళ్యాణ చక్రవర్తి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, జనసేన జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

392మందికి ప్రశంసా పత్రాలు

విధి నిర్వహణలో ప్రతిభ చూపిన 392మంది అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.పోలీసు శాఖలో 2022వ సంవత్సరానికి సంబంధించి రాష్ట్రస్థాయి సేవాపతకాలు అందజేశారు. 4869 స్వయం సహాయక సంఘాల్లోని 35,244 మంది సభ్యులకు రూ.250 కోట్ల రుణాల చెక్కును అందించారు. అభివృద్ధి, సంక్షేమ ప్రగతిని తెలిపేలా వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాల ప్రదర్శనలో తిరుపతి కార్పొరేషన్,వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ మొదటి మూడు బహుమతులందుకున్నాయి.

మంత్రి ఆనం జెండా వందనం →




గౌరవ వందనం అందుకుంటున్న టీటీడీ ఈవో శ్యామలరావు

టీటీడీ ఆధ్వర్యంలో ....

తిరుపతి(కపిలతీర్థం), ఆగస్టు 15 : తిరుపతిలో టీటీడీ పరిపాలనా భవనంలోని పెరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్ర దిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.టీటీడీ ఈవో శ్యామలరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.అశ్వాల, జాగిలాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఉత్తమ సేవలందించిన 36 మంది అధికారులకు, 251మంది ఉద్యోగులకు, ఏడుగురు ఎస్వీబీసీ ఉద్యోగులకు 5 గ్రాముల శ్రీవారి వెండి డాలర్‌తో పాటు ప్రశంసా పత్రాలను ఈవో అందజేశారు.టెన్త్‌లో, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల పిల్లలకు నగదు బహుమతులను అందజేశారు.


అలరించిన నృత్యప్రదర్శన


సీఐఎస్ఎఫ్ దళాల గౌరవ వందనం అందుకుంటున్న సోమనాథ్

షార్‌లో జెండా ఆవిష్కరించిన ఇస్రో చైర్మన్

సూళ్లూరుపేట, ఆగస్టు 15 : శ్రీహరికోటలో వున్న షార్‌లోని అంతరిక్ష కేంద్రీయ పాఠశాల మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ పాల్గొన్నారు.జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఉద్యోగులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాకెట్ ప్రయోగాల సక్సెస్ వెనుక షార్ శాస్త్రవేత్తల, ఉద్యోగుల నిరంతర శ్రమ వుందన్నారు.గత ఏడాది ఆగస్టు 23న చంద్రునిపై విజయవంతంగా అడుగుపెట్టడం వెనుక ప్రతి ఉద్యోగి కృషీ ఉందంటూ సెల్యూట్ చేశారు. అనంతరం సీఐఎస్ఎఫ్ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసుల రెడ్డి, గ్రూపు డైరెక్టర్ గోపీకృష్ణ, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ సంజీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పైన వరిపొట్టు... కిందివైపు ఇసుక

● దర్జాగా రవాణాకు సిద్ధమైన టర్బో లారీలు
● సెబ్ అధికారుల తనిఖీలో వెల్లడి
● జేసీబీ సహా రెండు టర్బో లారీల సీజ్
● అక్షరసత్యమైన ఆంధ్రజ్యోతి కథనం

తిరుపతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కిందివైపు ఇసుక నింపుకుని, పై భాగంలో వరిపొట్టు పరిచి టార్పాలిన్ కవర్ చేసి దర్జాగా అక్రమ రవాణాకు సిద్ధమైన 18 టైర్ల హెవీ లోడ్ లారీలు రెండు గురువారం రాత్రి అధికారులకు పట్టుబడ్డాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలో భారీ ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని బుధవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే.ఇందులో వెల్లడించిన విధంగానే తొట్టంబేడు మండలం జ్ఞానమ్మ కండ్రిగ వద్ద ఇటుక బట్టీల తయారీ కేంద్ర ఆవరణలో రెండు టర్బో లారీలు బయల్దేరేందుకు సిద్ధంగా వుండగా గురువారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో శ్రీకాళహస్తి సెబ్ సీఐ దశరధరామిరెడ్డి, ఎస్ఐ వేణుగోపాల్ రెడ్డి సిబ్బందితో కలసి దాడి చేశారు. వారి తనిఖీల్లో లారీల్లో పై భాగంలో వరిపొట్టు పరిచివుండగా కిందివైపు ఇసుక నింపి వున్నట్టు గుర్తించారు. రెండు లారీల్లో 50 టన్నులకు పైగా ఇసుక లోడ్ చేసి వుంది. అక్కడే ఇసుక లోడ్ చేసేందుకు వినియోగించిన జేసీబీతో పాటు ఆ లారీలను సీజ్ చేసిన సెబ్ అధికారులు వాటిని శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. సెబ్ ఎస్ఐ వేణుగోపాల్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు లారీల యజమానులు దినేష్, రాజేశ్, జేసీబీ యజమాని వెంకటేష్‌లపై కేసు నమోదు చేశారు.


సెబ్ అధికారులు సీజ్ చేసిన ఇసుక లారీ, జేసీబీ

పోలీస్ స్టేషన్ ఎదుటే ఇసుక అక్రమ డంప్

శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుకు ఆవల వైపే ఇసుక అక్రమ డంప్ వుండడం గమనార్హం. రోడ్డు దాటితే 50 మీటర్ల దూరంలో వున్న డంప్ గానీ, అక్కడికి లారీలు పెద్ద సంఖ్యలో వచ్చి వెళుతుండడం గానీ పోలీసులు ఇంతవరకూ గుర్తించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఆంధ్రజ్యోతి కథనంలో జ్ఞానమ్మ కండ్రిగ వద్ద ఇటుకల బట్టీ తయారీ కేంద్ర ఆవరణలో ఇసుక అక్రమ డంప్ ఏర్పాటు చేశారని పేర్కొన్న సంగతి తెలిసిందే. అక్కడ లారీల్లోకి ఇసుక నింపుకుని పై భాగంలో వరిపొట్టు పరిచి చెన్నైకి తరలిస్తున్నారని వెల్లడించింది అక్షరాలా వాస్తవమని గురువారం పట్టుబడిన లారీలు నిరూపిస్తున్నాయి. కాగా గురువారం సెబ్ అధికారులు పట్టుకున్న లారీలు ఏపీ రిజిస్ట్రేషన్ కలిగివున్నప్పటికీ వాటిని తమిళనాడువాసులు ఆపరేట్ చేస్తున్నట్టు తెలిసింది. స్థానికంగా పెద్ద సంఖ్యలో టిప్పర్లు, హెవీ లోడ్ లారీలను ఇసుక అక్రమ రవాణాలో వినియోగిస్తున్నప్పటికీ వాటిని వదిలిపెట్టి తమిళనాడువాసులకు చెందిన రెండు లారీలను సీజ్ చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఆంధ్రజ్యోతి కథనంతో బుధవారం ఉదయం నుంచీ ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నిలిచిపోయినప్పటికీ ఇకమీదట పగలు కాకుండా రాత్రిళ్ళు కార్యకలాపాలు సాగించేందుకు ఇసుక స్మగ్లర్లు ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు సమాచారం. పోలీసు, రెవిన్యూ, మైన్స్, సెబ్ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకుని పూర్తిస్థాయిలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అవసరముంది.

పలువురు సీఐల బదిలీ

తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 15: జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ డీఐజీ షామోషి ఉత్తర్వులు జారీ చేరు.శ్రీసిటీలో పనిచేస్తున్న భాస్కర్‌ను నగరి రూరల్ స్టేషన్‌కు, అక్కడ పనిచేస్తున్న సుబ్బురామిరెడ్డిని వీఆర్‌కు, తిరుపతి సీఐడీలో పనిచేస్తున్న రవినాయక్‌ను శ్రీకాళహస్తి రూరల్‌కు, అక్కడ పనిచేస్తున్న అజయ్‌కుమార్‌ను వీఆర్‌కు, వీఆర్‌లో వున్న ఈశ్వర్‌ను తిరుపతి పీసీఆర్‌కు, ఇంటెలిజెన్సు విభాగంలో వున్న హరిప్రసాద్‌ను ట్రాఫిక్‌కు, తిరుమల ట్రాఫిక్ పీఎస్‌లో వున్న శ్రీరాములును వీఆర్‌కు పంపారు. కడప తాలూకాలో పనిచేస్తున్న తిమ్మయ్యను బీఎన్‌కండ్రిగకు, తిరుపతి రెడ్ శాండిల్ టాస్క్‌ఫోర్సులో పనిచేస్తున్న శ్రీనివాసులును పుంగనూరుకు,తిరుపతి సీఐడీలో పనిచేస్తున్న రాంకిషోర్‌ను అలిపిరికి, అక్కడ పనిచేస్తున్న రామారావును వీఆర్‌కు, అన్నమయ్య జిల్లాలో రెడ్ శాండిల్‌లో పనిచేస్తున్న షాదిక్ ఆలీని తిరుపతి రూరల్‌కు అక్కడ పనిచేస్తున్న తమీమ్ అహ్మద్‌ను వీఆర్‌కు, అనంతపురం మహిళా స్టేషన్‌లో పనిచేస్తున్న సంజీవ్‌కుమార్‌ను తిరుపతి ట్రాఫిక్‌కు బదిలీ చేశారు.

డాక్టర్ల రక్షణకు కఠిన చట్టాలను అమలుచేస్తాం

● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



తిరుపతి(వైద్యం), ఆగస్టు 15: కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కళాశాలలో జరిగిన జూనియర్ డాక్టరు హత్యాచారం బాధాకరమని, ఇటువంటి ఘటనలు ఎక్కడా జరగకుండా చర్యలు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు.జూనియర్ డాక్టరుపై హత్యాచారానికి నిరసనగా స్విమ్స్‌లోని ఆర్‌డీఎస్‌ఏ(రెసిడెంట్ డాక్టర్ల స్టూడెంట్ అసోసియేషన్) డాక్టర్లు రెండు రోజులుగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే వారు గురువారం స్విమ్స్ అత్యవసర విభాగం ముందు వైద్యులకు రక్షణ చర్యలు కల్పించాలని నినాదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి స్విమ్స్‌కు చేరుకొని వారితో మాట్లాడారు. డాక్టర్ల రక్షణకు గతంలో తీసుకువచ్చిన చట్టాలను కఠినంగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు.అంత వరకు ఓపికతో ఉండి రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డాక్టర్లు వారి విధులను నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మె ల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీకుమార్, డీఎంహెచ్‌వో శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



ముక్కంటి సేవలో మహేష్ కుటుంబం

శ్రీకాళహస్తి, ఆగస్టు 15 : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం ప్రముఖ సినీ హీరో మహేష్‌బాబు సతీమణి నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితార దర్శించుకున్నారు. అనంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

కెనరా బ్యాంక్ స్కాలర్‌షిప్ అందజేత

దొరవారిసత్రం, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కెనరా బ్యాంక్ అంబేడ్కర్ విద్యా జ్యోతి పథకం కింద విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేసింది. దొరవారి సత్రం కెనరా బ్యాంక్ మేనేజర్ హనుమంత్ నాయక్ స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 5, 6, 7 తరగతుల్లో ముగ్గురు విద్యార్థులకు ఒక్కరికి రూ.3వేలు వంతున, అలాగే 8, 9, 10 తరగతుల్లో ముగ్గురికి రూ.5 వేలు వంతున అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో జింక మృతి



దొరవారిసత్రం, ఆగస్టు 15 : దొరవారిసత్రం మండలం కలగుంట బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో జింక మృతి చెందింది. జింక రహదారి దాటుతున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో మృతి చెందింది. మృతి చెందిన జింకకు అటవీశాఖ సిబ్బంది పంచనామా చేసి రహదారి పక్కనే పూడ్చిపెట్టారు.

విజేతలకు బహుమతుల అందజేత

పెళ్లకూరు, ఆగస్టు 15 : కేఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా శిరసనం బేడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. గెలు పొందిన వారికి ట్రస్ట్ ఛైర్మన్ వేలూరు కళ్యాణ్‌రెడ్డి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల అందజేత

నాయుడుపేట, ఆగస్టు 15 : నాయుడుపేట మున్సిపల్ కార్మికులకు స్థానిక ట్రినీటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఛైర్మన్, జూడో రాష్ట్ర ఛైర్మన్ అదవరం నాగూరయ్య దుస్తులు అందజేశారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో గురువారం స్వాతంత్ర్యదిన వేడుకలను నిర్వహించారు. 10వ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు దుస్తులను అందజేశారు.

వెంకటరెడ్డికి కన్నీటి వీడ్కోలు



పాడె మోస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

డక్కిలి, ఆగస్టు 15 : టీడీపీ సీనియర్ నాయకులు, డక్కిలి మాజీ ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి అంత్యమయాత్ర గురువారం ఆయన స్వగ్రామమైన మాటుమడుగులో జరిగింది. వెంకటరెడ్డిని కడసారి చూసేందుకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు తరలివచ్చారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు వెంపటి మాధవనాయుడులు వెంకటరెడ్డి పాడెను మోశారు. వెంకటరెడ్డి పార్థివ దేహానికి టీడీపీ జెండా కప్పిన అనంతరం అంతిమయాత్ర చేపట్టారు. కాగా వెంకటరెడ్డికి దహన సంస్కారాలను ఆయన కుమారుడు డక్కిలి మండల టీడీపీ అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి నిర్వహించారు. ఈ అంతిమ యాత్రలో వెంకటగిరి ఏఎంసీ మాజీ ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీకే ప్రసాద్ నాయుడు, డక్కిలి మాజీ జడ్పీటీసీ ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రీన్ ఫౌండేషన్‌కు అవార్డు

కోట, ఆగస్టు 15 : పట్టణానికి చెందిన గ్రీన్ ఫౌండేషన్ సంస్థకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అవార్డు ఇవ్వడంతో ఆ సంస్థ ప్రతినిధులు రవినగర్‌లో సంబరాలు చేసుకున్నారు. సంస్థ ఛైర్మన్‌గా టీడీపీ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ కొనసాగుతున్నారు. జలీల్ అహ్మద్‌ను ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ఆర్డీవో కిరణ్‌కుమార్ షీల్డులు, మెమెంటోలతో అభినందించారు.

దేశీయ మార్కెట్‌లో ఆడిదాస్ ఉత్పత్తులు

● అపాచీ పరిశ్రమ జీఎం ముత్తుగోవిందస్వామి

తడ, ఆగస్టు 15 : ఇప్పటి వరకు అంతర్జాతీయ మార్కెట్‌కే పరిమితమైన అడిదాస్ ఉత్పత్తులను దేశీయ మార్కెట్‌లకు పరిచయం చేస్తున్నామని అపాచీ పరిశ్రమ జీఎం ముత్తుగోవిందస్వామి వెల్లడించారు. గురువారం మాంబట్టు సెజ్‌లోని అపాచీ పరిశ్రమలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా ఆడిదాస్ బూట్లు, చెప్పులను తయారుచేస్తున్నామన్నారు. ప్రస్తుతం నెలకు లక్ష జతల బూట్లను తయారుచేస్తున్నామని రాబోయే రోజుల్లో 3 లక్షల బూట్లను తయారుచేసే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి, ఇడుపులపాయల్లో ఏర్పాటు చేయతలపెట్టిన తమ అనుబంధ పరిశ్రమలు మరో 18 నెలల్లో పూర్తయి ఉత్పత్తులు మొదలవుతాయన్నారు. సమావేశంలో పరిశ్రమ డైరెక్టర్ గెవిన్‌చాంగ్, పీఆర్‌వో మోహన్, తదితరులు ఉన్నారు.

విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ అందజేత



కోట : తహసీల్దారు జయరజయరావు, ఎంపీడీవో భవానీ, ఎంఈవో మస్తానయ్య, ఎస్‌ఐ నాగబాబు, జడ్జి భరత్‌కమల్‌లు వారి కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎన్‌బీకెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డిలు జెండాలను ఎగురవేశారు. గూడలి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి కోట కెనరాబ్యాంక్ మేనేజర్ చేతులమీదుగా విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ పత్రాలను అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

నాయుడుపేట, ఆగస్టు 15 : నాయుడుపేట మండలం చలివేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు తుమ్మూరుకు చెందిన వ్యాపారవేత్త పోచారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మైక్‌సెట్‌ను అందజేశారు. విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి ప్రతిభ కనపరచినవారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో శాంతి, ఎంఈవో మునిరత్నం, హెచ్‌ఎం ఎవీ సురేష్, విద్యాకమిటీ ఛైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

త్యాగధనుల పోరాటాలతోనే స్వాతంత్ర్యం





మహనీయుల సైకతశిల్పాలను తిలకిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, ఆర్డీవో కిరణ్‌కుమార్ తదితరులు - సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు



బీసీ గురుకుల కళాశాలలో ఎమ్మెల్యే విజయశ్రీ

గూడూరు, ఆగస్టు15:ఎందరో త్యాగధనుల ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో 78వ స్వాతంత్ర్యదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే, ఆర్డీవో కిరణ్‌కుమార్, డీఎస్పీ రమణకుమార్‌లు జాతీయజెండాకు అభివాదం తెలిపి.. పోలీసులు, విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సైకతశిల్పి సనత్‌కుమార్ రూపొందించిన మహనీయుల సైకతశిల్పాలను, వివిధశాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్స్‌ను తిలకించారు. వివిధశాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. డ్రోన్ సాయంతో జాతీయ జెండాను ఎగురవేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా యువత ముందడుగు వేసి దేశాభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఆర్డీవో కిరణ్‌కుమార్, డీఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలన్నారు. అనంతరం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, కళాజాతా బృందాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలు శాఖలలో ఉత్తమసేవలు అందించిన ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో కిరణ్‌కుమార్, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు చంద్రశేఖర్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రమణకుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకొన్నారు.

డక్కిలి : తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీపీ గోను రాజశేఖర్, వైద్యాధికారిణి బిందుప్రియ వారి కార్యాలయాల్లో, బాలయోగి బాలికల గురుకుల కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగమణి, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ చౌడయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

దొరవారిసత్రం:బీసీ బాలుర గురుకుల కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే విజయశ్రీ ఎగురవేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులతో కలసి జెండా వందనం చేశారు. ప్రిన్సిపాల్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తహసీల్దారు శైలాకుమారి, ఉప ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి, ఎస్‌ఐ తిరుమలరావులు వారి కార్యాలయాల్లో జెండావిష్కరణ చేశారు. మావిళ్ళపాడు మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్‌లో విద్యార్థులతో కలసి ఆయన పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓజిలి : తహసీల్దారు పద్మావతి, ఎంపీపీ అరుణమ్మ, ఎంఈఓ శైలజ, ఎస్‌ఐ రవిబాబులు తమతమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి





జాతీయజెండాకు అభివాదం చేస్తున్న జడ్జి షమ్మీపర్వీన్‌సుల్తానాబేగం, 9వ బెటాలియన్‌లో కమాండెంట్

గూడూరు అర్బన్, ఆగస్టు 15: ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించేందుకు ఎందరో మహనీయులు అనేక త్యాగాలు చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రజలందరూ ముందుకు వెళ్లాలని ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్‌సుల్తానాబేగం అన్నారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగివుండాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని పలుకూడళ్ల వద్ద బీజేపీ ఆధ్వర్యంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణమనాయుడు, రవీంద్రరాజు, ఆది తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట టౌన్ :నాయుడుపేట కోర్టు ప్రాంగణంలో సివిల్ జడ్జి అనూష జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.అలాగే డీఎస్పీ కార్యాలయంలో, తహసీల్దార్ కార్యాలయంలో, పట్టణ పోలీస్ స్టేషన్‌లో, మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలలో తహసీల్దారు గీతావాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పసల గంగాప్రసాద్, సీనియర్ న్యాయవాదులు పార్థసారథి రెడ్డి, సోమశేఖర్, దశయ్య, కుమార్, అర్బన్, రూరల్ సీఐలు బాబి, సంఘమేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట : ఆర్డీవో కార్యాలయంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విచ్చేసి జెండాను ఎగురవేశారు. అనంతరం అంబేడ్కర్ బాలికల గురుకులంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసగించారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రమీలారాణి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నరసింహారావు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ మురళీకృష్ణ జెండా ఎగురు వేశారు. బాలికల బీసీ వసతి గృహం వద్దనున్న స్వాతంత్ర్య సమరవీరుల స్థూపం వద్ద మున్సిపాలిటీ కమిషనర్ చెల్లు గంగాప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చిట్టమూరు : చిట్టమూరు జిఎం నాయుడు ఉన్నత పాఠశాల, పలు ప్రభుత్వ కార్యాలయాలలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తహసీల్దార్ ప్రసాద్, ఎంపీపీ విజయలక్ష్మి, ఎస్‌ఐ చిన్నబలరామయ్య వారి కార్యాలయాల్లో, పాఠశాలల్లో విద్యా కమిటీ ఛైర్మన్‌లు జెండాను ఎగురవేశారు. టీఎంఆర్ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గణపర్తి గోపాల్ నాయుడు, సర్పంచ్ కోటయ్య, హెచ్‌ఎం గిరిబాబు, డీటీలు విజయలక్ష్మి, నిరంజన్ కుమార్, పీడీ మహిపతి, పాఠశాల ఛైర్మన్ నారాయణ, బషీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరు : తహసీల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జట్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఎస్సై శ్రీకాంత్ వారి కార్యాలయాల్లో, కొత్తూరు టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నంచి కృష్ణయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

వెంకటగిరిటౌన్ : మండల పరిధిలోని 9వ బెటాలియన్‌లో స్వాతంత్ర్యం దిన వేడుకలు కమాండెంట్ ప్రకాష్ ఘనంగా నిర్వహించారు. ఎనిమిది మందికి ఉత్తమ సేవా పథకాలు అందించారు. వెమలపాళెంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద గుమ్మళ్లపు డిల్లీబాబు జాతీయ జెండా ఎగరవేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమణ, ఎస్‌ఐ జిత్యానాయక్, ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ తులసీజ్యోతి జెండా ఎగరవేశారు. బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎస్‌ఎస్ఆర్ నాయుడు జాతీయ జెండా ఎగురవేశారు.

త్యాగమూర్తుల స్ఫూర్తిని మరవరాదు : ఎమ్మెల్యే రామకృష్ణ







వెంకటగిరి, నాయుడుపేటలలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ, చైర్ పర్సన్ దీపిక - గాంధీ విగ్రహానికి నివాళి

వెంకటగిరి, ఆగస్టు 15 : స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలను వదిలిన త్యాగధనుల స్ఫూర్తిని ఎప్పటికీ మరవరాదని ఎమ్మెల్యే రామకృష్ణ, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు వెంపటి మాధవనాయుడు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం జాతీయ జెండాను ఎగరవేసి సెల్యూట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నక్కా బానుప్రియ, వైస్ ఛైర్మన్లు చాతరాసు బాలయ్య, ఉమామహేశ్వరి, కౌన్సిలర్లు వున్నారు

తడ : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొలవి రఘురెడ్డి, ఎంపీడీవో విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. డిప్యూటీ తహసీల్దారు శరత్‌బాబు, సర్వేయర్ నాగరాజు, గృహనిర్మాణశాఖ ఏఈ సత్యనారాయణ, ఎంఈవో మల్లికార్జున, ఎస్‌ఐ నరసింహరావు వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఇక అపాచీ పరిశ్రమలో పరిశ్రమ జీఎం ముత్తుగోవింద స్వామి, డైరెక్టర్ గెవిన్‌చాంగ్, నిప్పో పరిశ్రమ ఆవరణలో హెచ్‌ఆర్ మురళీమోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.కార్మికుల పిల్లల సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. 10వ తరగతిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

చిల్లకూరు : తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీపీ వెంకటరమణమ్మ, జడ్పీటీసీ మన్నెం శీనయ్య, ఎంపీడీవో సూర్యసాయి, పోలీస్ సిబ్బంది వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. తూర్పుకనుపూరులోని నవనతీ పాఠశాలలో ప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. అనంతరం వివిధ క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

బాలాయపల్లి : తహసీల్దారు కేవీఆర్‌పీప్రసాద్, ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి , ఏఎస్‌ఐ రామస్వామి జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఎంపీడీవో వినోద్‌కుమార్, డీటీ శిరీషా తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట : నాయుడుపేట మున్సిపాలిటీలో చైర్ పర్సన్ కటకం దీపిక, సర్కిల్ స్టేషన్‌లో అర్బన్‌సీఐ బాబి, రూరల్ సీఐ సంఘమేశ్వర్‌రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గీతావాణి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ గురవయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

చెంగాళమ్మ సేవలో ఇస్రో ఛైర్మన్..



సూళ్లూరుపేట, ఆగస్టు 15: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ గురువారం రాత్రి సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయానికి విచ్చేసి పూజలు చేశారు. ఇన్ చార్జి ఈవో శ్రీనివాసబాబు స్వాగతం పలికారు. దర్శనాంతరం ఆలయం వెలుపల విలేకర్లతో సోమనాథ్ మాట్లాడుతూ ఎస్‌ఎస్ ఎల్వీ-డీ3 రాకెట్ ప్రయోగం నిర్దేశించిన సయమానికే జరుగుతుందన్నారు.

శ్రీవారి సేవలో ఇస్రో శాస్త్రవేత్తలు



ఆలయం ముందు ఇస్రో అధికారుల బృందం

తిరుమల, ఆగస్టు15(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని గురువారం ఇస్రో శాస్త్రవేత్తలు దర్శించుకున్నారు. ఎస్‌ఎస్‌ఎల్వీ-డీ3 నమూనాతో తిరుమలకు చేరుకున్న ఇస్రో డైరెక్టర్ ఏకె పాత్ర ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలు, అధికారులు ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లారు. నమూనాను శ్రీవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.



పెంచలకిషోర్(డీఆర్వో)- నిషాంత్ రెడ్డి(ఆర్డీవో) - రామ్మోహన్, చంద్రశేఖర నాయుడు (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు)- జయరాజ్ (సర్వే అధికారి)- రాజారఘువీర్ (డీఎస్‌వో)- సుశీలాదేవి (డీపీవో) - శేఖర్ (డీఈవో) - గీతారాణి (పట్టుపరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు)- లక్ష్మి (సహకార శాఖాధికారి) - నాగరాజు (మత్స్యశాఖాధికారి) - ప్రభావతి (డీఆర్‌డీఏ పీడీ)

ప్రతిభకు ప్రశంస



రాధమ్మ (మెప్మా పీడీ) | చరణ్ (సహాయ ఆడిట్ అధికారి) | చెన్నయ్య (సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్) | ప్రసాదరావు (వ్యవసాయశాఖ అధికారి) | మధుసూదనరావు (ఆర్‌అండ్‌బీ ఇంజనీరు) | లక్ష్మీకర రెడ్డి (ట్రెజరీ అధికారి) | రవికుమార్ (పశు సంవర్ధక శాఖ డైరెక్టర్) | మురళీకృష్ణ (సీఈవో సెట్విన్) | బాలకొండయ్య (సమాచార శాఖ డీడీ)



సురేంద్రనాయుడు (ఎస్పీడీసీఎల్ ఎస్ఈ) | చెంగల్‌రెడ్డి (డీపీటీవో) | శ్రీనివాసరావు (డ్వామా పీడీ) | జానకిరాం (ఎక్సైజ్ సూపరింటెండెంట్) | రామయ్య (ఫైర్ ఆఫీసర్) | రమణప్రసాద్ (టూరిజం శాఖ ఆర్డీ) | రూపేంద్ర నాథరెడ్డి (టూరిజం అధికారి) | సయ్యద్ సాహెబ్ (డీఎస్‌డీవో) | ఆదినారాయణ (డీటీవో)



తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి